జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి ఆదివారం 18 మే 2025 సంపుటి : 15 సంచిక : 249 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



### బిన్‌లాడెన్ హతం తరహాలో
## ఆపరేషన్ సిందూర్

- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలు
- భారత్ ఎంతో కచ్చితత్వంతో దాడులు చేసింది
- ఉగ్రమూకలకు మాత్రమే నష్టం వాటిల్లింది
- 2011, మే 2న అమెరికా దళాలు ఇదేవిధంగా వ్యవహరించాయి
- "ప్రపంచానికి తెలిసేలా భారత్ చేసి చూపించింది

### ఆగస్టు 15న మహిళలకు
# పండుగ



- ఆ రోజు నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం
- ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి సారించాలి
- 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేస్తాం
- సీఎం చంద్రబాబు వెల్లడి

**కర్నూలు**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు వెల్లడించారు. కర్నూలు జిల్లా పాణ్యం నియోజక వర్గంలో శనివారం ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్ర బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమా ణం చేయించారు. అంతకుముందు కర్నూలు సి-క్యాంపులోని రైతు బజార్‌ను సందర్శించి రైతులతో మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేస్తాం. రైతుబజార్లను 1999లో నేనే ఏర్పాటు - మిగతా3లో



### మద్యం కుంభకోణం కేసులో
## ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలు అరెస్టు

- ఏసీబీ కోర్టుకు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి
- సంచలనాలు వెలుగులోకి వస్తున్న మద్యం కుంభకోణం కేసు
- జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో నంబర్ 1, నంబర్ 2గా చెలామణి

**అమరావతి**

వైఎస్ కుటుంబానికి ముఖ్యంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో నంబర్ 1, నంబర్ 2గా చెలామణి అయిన సీఎంవో మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ కె.ధనుంజయరెడ్డి, అప్పటి సీఎం ఓఎస్డీ కృష్ణ మోహన్‌రెడ్డిలు మద్యం కుంభకోణం కేసులో పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరిని శనివారం ఏసీబీ కోర్టుకు తరలించి జడ్జి ఎదుట హాజరు పరిచారు. అంతకుముందు విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఇప్పటి వరకు ఏడుగురిని సీఐడీ అరెస్టు చేసింది. ఇప్పటికే రాజ్ కెసిరెడ్డి, చాణక్య, సజ్జల శ్రీధర్‌రెడ్డి, దిలీప్, గోవిందప్ప, బాలాజీలను అరెస్టు - మిగతా3లో



### ఆమ్ ఆద్మీ పార్టీకి
## గట్టి దెబ్బ

- 13 మంది కౌన్సిలర్లు రాజీనామా..
- కొత్త పార్టీ ఏర్పాటు చేస్తామని ప్రకటన
- "ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ" పేరుతో కొత్త పార్టీ
- సీనియర్ కౌన్సిలర్ ముఖేష్ గోయెల్ ఈ పార్టీకి సారథ్యం వహించే అవకాశం

## పార్టీ కార్యక్రమాలు జూన్ నుంచి విస్తృతం



- పార్టీ నేతలకు విజయ్ కీలక ఆదేశాలు
- ఈ నెలాఖరులోపు పార్టీ పరంగా కమిటీలు, పదవుల భర్తీ ప్రక్రియలన్నీ పూర్తి
- ఎన్నికలకు మరికొన్ని నెలలు ఉన్న దృష్ట్యా, ఇక ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యాచరణ

### రైతుల కోసమే
## కూటమి ప్రభుత్వం ఆలోచనలు

- వైకాపా హయాంలో కాల్వల నిర్వహణ పనులు కూడా పట్టించుకోలేద
- నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- కాల్వల వెంబడి గ్రావెల్ రోడ్లు, కాంక్రీట్ గోడలు

**పాలకొల్లు**

వైకాపా హయాంలో కాల్వల నిర్వహణ పనులు కూడా పట్టించుకోలేదని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా - మిగతా3లో



### ఆ అరెస్ట్‌ల వెనుక
## కుట్ర కోణం



- కేసులు పెట్టి అరెస్ట్‌లు చేస్తే బెదిరిపోయేది లేదు
- వేధిస్తే మరింత స్ట్రాంగ్ అవుతాం
- కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదు

**గుంటూరు**

కేసులు పెట్టి అరెస్ట్‌లు చేస్తే బెదిరిపోయేది లేదని.. వేధిస్తే మరింత స్ట్రాంగ్ అవుతామని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల క్రితం నాటి అంశాల్లో ఇప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తుంది. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప - మిగతా3లో



### వీసా గడువు మించిందా..
### బహిష్కరణ వేటు తప్పదు

- ఈ అంశంలో ఉల్లంఘనకు పాల్పడితే కలిగే తీవ్ర పరిణామాలను స్పష్టంగా వెల్లడి
- బహిష్కరణ ముప్పు తప్పదు
- అదేవిధంగా భవిష్యత్తులో అమెరికాకు ప్రయాణంపై శాశ్వత నిషేధం ఎదుర్కోవాలి
- భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ

### ప్రధాని పర్యటన నేపథ్యంలో
## నిర్వాహక కమిటీ

- జూన్ 21 యోగా డే నాడు ప్రధాని మోదీ విశాఖపట్నంలో పర్యటిస్తారు.
- ఐదుగురు మంత్రులతో కూడిన ఈ కమిటీలో హోమ్, ఆరోగ్య, టూరిజం, సాంఘిక సంక్షేమ, మానవ వనరుల శాఖ మంత్రులు
- కమిటీ కన్వీనర్‌గా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు
- జూన్ 21న ఏపీలో జరిగే ప్రపంచ యోగ దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొంటారు.
- 11వ అంతర్జాతీయ యోగా డేను రికార్డు సృష్టించేలా నిర్వహించాలని చంద్రబాబు సర్కారు పట్టుదల



**అమరావతి**

ప్రధాని నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో నిర్వాహక కమిటీ ఏర్పాటు చేసింది ఏపీ ప్రభుత్వం. జూన్ 21 యోగా డే నాడు ప్రధాని మోదీ విశాఖపట్నంలో పర్యటిస్తారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఈ నిర్వాహక కమిటీ ఏర్పాటు చేశారు. ఐదుగురు మంత్రులతో కూడిన ఈ కమిటీలో హోమ్, ఆరోగ్య, టూరిజం, సాంఘిక సంక్షేమ, మానవ వనరుల శాఖ మంత్రులుంటారు. కమిటీ కన్వీనర్‌గా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు వ్యవహరిస్తారు. జూన్ 21న ఏపీలో జరిగే ప్రపంచ యోగ దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని ఏపీ సర్కారు ప్రతిష్టాత్మకంగా - మిగతా3లో

# పాక్‌తో భారత్ దౌత్య యుద్ధం




**న్యూఢిల్లీ :** ఉగ్రవాదంపై భారతదేశం పోరాటం మరింత ఉధృతం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా భారతదేశం నుండి ఏడు ప్రతినిధి బృందాలను కేంద్రం నియమించింది. వీరు ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న జీరో టోలరెన్స్ విధానాన్ని ప్రపంచానికి చాటి చెప్పనున్నారు. ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాదంపై భారత్ నిరంతర పోరాటంపై కేంద్రం నియమించిన ప్రతినిధులు ఈ నెలాఖరులో జఔ భద్రతా మండలి సభ్యులతో సహా కీలక భాగస్వామిగా దేశాలలో పర్యటించనున్నారు. ఉగ్రవాద నిర్మూలనకు సహకరించాలని, ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి మద్దతు కోరనున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న సహించేది లేదన్న భారత్ నిర్ణయాన్ని స్వాగతించాలని ఎంపీల బృందం పలు దేశాల ప్రతినిధులను కోరనుంది. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారతదేశం ఏకాభిప్రాయం, సమైక్యతను అఖిలపక్ష ఎంపీ ప్రతినిధులు విదేశాలకు వెళ్లి భారత్ స్టాండ్‌ను చాటిచెప్పనున్నారు. విదేశాలలో భారత్ అభిప్రాయాన్ని తెలిపేందుకు ఇతర పార్టీల ఎంపీలతో కమిటీలు వేయడం భారతదేశ చరిత్రలో ఇదే తొలిసారి అయితే, గతంలో 1994లో ప్రధాని పీవీ నరసింహారావు ఐక్యరాజ్యసమితికి పంపిన ప్రతినిధుల బృందానికి విపక్షనేత ఏబీ వాజ్‌పేయి నాయకత్వం వహించారు. విపక్ష పార్టీకి చెందిన నేత అయినా, భారత్ గళాన్ని వినిపించడానికి కేంద్రం తరపున విదేశాలకు వెళ్లిన తొలి నేతగా వాజ్‌పేయి నిలిచారు.పలు పార్టీల పార్లమెంటు సభ్యులు, ప్రముఖ రాజకీయ నేతలు, విశిష్ట దౌత్యవేత్తలు ప్రతి ప్రతినిధి బృందంలో ఉంటారు. కేంద్రం తాజాగా ఏర్పాటు చేసిన ప్రతినిధి బృందాలకు నాయకత్వం వహించేది వీరే.

1) శశి థరూర్, కాంగ్రెస్
2) రవిశంకర్ ప్రసాద్, ఃఏఖ
3) సంజయ్ కుమార్ ఝా, ఏఆజ
4) బైజయంత్ పాండా, ఃఏఖ
5) కనిమొళి కరుణానిధి, ఆఓఐ
6) సుప్రియా సులే, ఔఅఖ
7) శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, శివసేన

మే 23 నుంచి దాదాపు పది రోజుల పాటు ఈ ప్రతినిధుల బృందాలు అమెరికా, యూకే, యూఏఈ, దక్షిణాఫ్రికా, జపాన్ దేశాలకు వెళ్లి పాకిస్తాన్ చేస్తున్న క్రాస్ బార్డర్ టెర్రరిజం, కాశ్మీర్ అంశంపై భారత్ ఎలా వ్యవహరించనుందని వివరించనున్నారు. పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ ఎంపీల దౌత్యవేత్తల బృందాలను సమన్వయం చేయనున్నారు.ఉగ్రవాదంపై పోరాడేందుకు రాజకీయాలను పక్కనపెట్టి రావాలని కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలకు సూచించింది. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ తీసుకునే నిర్ణయాలను తాము స్వాగతిస్తామని పహల్గాంలో ఉగ్రదాడి తరువాత ఇటీవల జరిగిన అఖిపక్ష సమావేశంలో అన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. అనంతరం కేంద్రం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని మొత్తం 9 ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి నేలమట్టం చేసింది. అనంతరం నిర్వహించిన అఖిలపక్ష భేటీలోనూ కేంద్రం నిర్ణయాలకు తాము మద్దతిస్తామని ప్రకటించారు. ఉగ్రవాదంపై దేశమంతా ఏకం కావాల్సిన సమయం ఇదేనని, రాజకీయాలను పక్కనపెట్టాలని అన్ని పార్టీల నేతలు భావిస్తున్నారు. ఉగ్రవాదంపై పాక్ తీరును ఎండగట్టేందుకు, ప్రపంచ వ్యాప్తంగా పాక్ నిజస్వరూపం భయటపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీపీ, బీజేపీ పార్టీల ఎంపీలతో కమిటీలు ఏర్పాటు చేసింది. మొత్తం ఏడుగురు ప్రతినిధులు నేతృత్వం వహించేలా ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం 7 గ్రూపులు ఐక్యరాజ్యసమితి సభ్యత్వం ఉన్న కొన్ని దేశాలకు వెళ్తాయి. ఉగ్రవాదానికి పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోంది, భారత్ లో జరిగే ఉగ్రదాడులకు మూలాలు పాకిస్తాన్ లో ఎందుకున్నయో నేతల బృందాలు వివరించనున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో భాగంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఆవశ్యకతను వివరించనున్నారు.

## బిన్‌లాడెన్ హతం తరహాలో ఆపరేషన్ సిందూర్



**ఇంటర్నెట్‌డెస్క్:** ఆపరేషన్ సిందూర్ పేరిట పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ఉగ్రవాది బిన్ లాడెన్‌ను అమెరికా హతమార్చిన ఘటనతో ఆపరేషన్ సిందూర్‌ను పోల్చారు. భారత్ మునుపెన్నడూ లేని విధంగా పాక్‌లోకి చొచ్చుకొని వెళ్లి మరీ ఉగ్రమూకలను ఏరివేసిందని వ్యాఖ్యానించారు. 2011, మే 2న అమెరికా దళాలు ఇదేవిధంగా వ్యవహరించాయని లాడెన్ పేరు ప్రస్తావించకుండా మాట్లాడారు. "ప్రపంచానికి తెలిసేలా భారత్ చేసి చూపించింది. శాంతియుత వాతావరణానికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉగ్రవాదుల్ని తుదముట్టించడం ద్వారా ఒక బెంచ్ మార్క్‌ను నిర్ణయించింది" అని ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ధన్‌ఖడ్ పేర్కొన్నారు. భారత్ ఎంతో కచ్చితత్వంతో దాడులు చేసిందని, ఉగ్రమూకలకు మాత్రమే నష్టం వాటిల్లిందని అన్నారు. అమెరికా చరిత్రలో అత్యంత విషాద ఘటనగా మిగిలిన వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11, 2001లో (9/11) అల్‌ఖైదా జరిపిన ఉగ్ర దాడిలో సుమారు మూడు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వేల మందిని పొట్టన పెట్టుకున్న అల్‌ఖైదా అధినేత బిన్ లాడెన్‌ను 2011 మే 2న అమెరికా దళాలు హతమార్చిన విషయం తెలిసిందే. యూఎస్ నేవీ సీల్ బృందం ప్రత్యేక కమాండో ఆపరేషన్ చేపట్టి అబోట్టాబాద్ కాంపౌండ్‌లో నక్కిన లాడెన్‌ను మట్టుబెట్టింది. నాటి అధ్యక్షుడు బరాక్ ఒబామా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో 'ఆపరేషన్ నెప్ట్యూన్ స్పియర్' పేరిట లాడెన్‌ను హతం చేశారు.

**ఆ దేశాలకు సాయం చేయలేం: ఉపరాష్ట్రపతి**

భారత ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే దేశాల ఆర్థిక వ్యవస్థలకు సాయం చేయలేమని ధన్‌ఖడ్ అన్నారు. మనలో ప్రతి ఒక్కరు ఆర్థిక జాతీయవాదం గురించి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పాకిస్థాన్‌కు వత్తాసు పలికిన తుర్కియే, అజర్‌బైజాన్‌లపై భారత్‌లో బాయ్‌కాట్ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ తరుణంలో ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## భారత్ దిశగా చైనా గూఢచార నౌక



**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్ర ఘటన అనంతరం భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ డ్రాగన్ దేశం కపటబుద్ధి మరోసారి బయట పెట్టుకుంది. ఆ దేశానికి చెందిన గూఢచార నౌక 'ద యాంగ్ యి హవో' భారత్ దిశగా వస్తోంది. ఈ విషయాన్ని డామియెన్ సిమోన్ అనే ఓపెన్‌సోర్స్ ఇంటెలిజెన్స్ నిపుణుడు తెలిపారు. చైనాకున్న గూఢచార నౌకల్లో ఇదొకటి. వీటిని పరిశోధన నౌకలని చైనా చెప్పుకుంటున్నప్పటికీ, వీటిని నిఘా నౌకలుగానే భారత్ తదితర దేశాలు పరిగణిస్తున్నాయి. శాస్త్రీయ పరిశోధనలతో పాటు పౌర, సైనిక అవసరాలను తీర్చేలా వీటిని రూపొందించారు. సముద్ర జలాల్లో పరిశోధనలు, సముద్ర గర్భం మ్యాపింగ్, ఖనిజ, జీవ వనరుల అన్వేషణ పేరుతో సంచరించే ఈ నౌకలు క్షిపణుల గమనాన్ని ట్రాక్ చేయగలవు, సబ్‌మెరీన్ల కదలికలను పసిగట్టడం వంటివి చేయగలవు. తాజాగా, మలక్కా నుంచి బయలుదేరిన ఈ నౌక శ్రీలంక దక్షిణ తీరం దిశగా సాగుతున్నట్లు మ్యాప్‌ను బట్టి సిమోన్ విశ్లేషించారు. ఈ నౌకతో ప్రమాదమేమంటే.. ఇందులో మనుషులతో అవసరం లేకుండా సముద్రం అడుగున సంచరిస్తూ నిఘా కార్యకలాపాలను నిర్వహించే వాహనాలుంటాయి. సముద్రం అడుగున మందుపాతరలు, ఇతర సైనిక కార్యకలాపాలను కనిపెట్టి మ్యాపింగ్ చేస్తాయి. భారత్‌లో క్షిపణి పరీక్షలు, ఇతర సైనిక కార్యకలాపాల సమయంలో చైనా నిఘా నౌకలు పొరుగుదేశాలకు చేరుకుని గూఢచర్యం చేయడం ఇటీవలి కాలంలో మామూలై పోయింది. గతేడాది ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి అగ్ని%-%5ను ప్రయోగించిన సమయంలో చైనాకే చెందిన జియాంగ్ యాంగ్ హాంగ్ 01 అనే గూఢచర్య మన దేశ సమీపానికి వచ్చింది. ఒడిశాలోని బాలాసోర్ తీరం వెంబడి క్షిపణి పరీక్షలప్పుడు సైతం చైనా నిఘా నౌకలు తూర్పు తీరానికి సమీపంలోకి వచ్చినట్లు తెలిసింది. విశాఖ తీరంలోని సబ్‌మెరీన్లలోని అణు క్షిపణుల సిగ్నల్లను సైతం ఇవి కనిపెట్టే అవకాశముందని సమాచారం.

## పార్టీ కార్యక్రమాలు జూన్ నుంచి విస్తృతం



**చెన్నై:** పార్టీ పరంగా కమిటీలు, పదవుల భర్తీ ప్రక్రియలన్నీ ఈ నెలాఖరులోపు ముగించే విధంగా ముఖ్య నేతలకు తమిళగ వెట్రి కళగం నేత విజయ్ ఆదేశాలు ఇచ్చారు. పార్టీ కార్యక్రమాలను జూన్ నుంచి విస్తృతం చేయడానికి సిద్ధమయ్యారు. పార్టీ ఏర్పాటుతో జిల్లాల కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీలను విజయ్ ప్రకటించిన విషయం తెలిసిందే. జిల్లాలో ముఖ్య పదవులన్నీ దాదాపుగా భర్తీ అయ్యాయి. ఇతర కమిటీలలో కొన్ని పదవుల భర్తీ కసరత్తులు జరుగుతున్నాయి. ఎన్నికలకు మరికొన్ని నెలలు ఉన్న దృష్ట్యా, ఇక ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యాచరణలో విజయ్ ఉన్నారు. ప్రస్తుతం విజయ్ నటిస్తున్న జననాయగన్ చిత్ర షూటింగ్ ఈనెలతో ముగియనున్నట్టు తెలిసింది. ఆ తర్వాత జూన్ మొదటి వారం నుంచి విజయ్ పూర్తిస్థాయి రాజకీయ నాయకుడిగా ప్రజల్లో ఉండబోతున్నారు. ఇందులో భాగంగా విజయ్ పర్యటనలకు సంబంధించి గత రెండు రోజులుగా చెన్నైలో జిల్లాల కార్యదర్శుల సమావేశం విస్తృతంగా సాగుతోంది. పార్టీ ప్రధాన కార్యదర్శి భుస్సీ ఆనంద్ పర్యవేక్షణలో ఈ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పార్టీ పరంగా అన్ని ప్రక్రియలను, పదవుల భర్తీని ఈ నెలాఖరులోపు ముగించాలని విజయ్ ఆదేశాలు ఇవ్వడం గమనార్హం. జూన్ నుంచి ఆయన పూర్తి స్థాయిలో ప్రజల్లో ఉండబోతున్నారు. ఆయన పర్యటన షెడ్యూల్ సైతం సిద్ధమవుతోంది.

## వీసా గడువు మించిందా..
# బహిష్కరణ వేటు తప్పదు




**ఇంటర్నెట్‌డెస్క్:** నిర్దేశిత గడువు దాటి అమెరికాలో ఉంటున్నవారిని ఉద్దేశించి భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఈ అంశంలో ఉల్లంఘనకు పాల్పడితే కలిగే తీవ్ర పరిణామాలను స్పష్టంగా వెల్లడించింది. బహిష్కరణ ముప్పు తప్పదని, అదేవిధంగా భవిష్యత్తులో అమెరికాకు ప్రయాణంపై శాశ్వత నిషేధం ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఎంబసీ పోస్టు పెట్టింది. పర్యాటక, విద్యార్థి, వర్క్ పర్మిట్స్ సహా వివిధ వీసాలపై అమెరికాలో నివసిస్తోన్న భారతీయులను ఉద్దేశించి ఈ హెచ్చరిక చేసింది. అమెరికా ప్రయాణంపై నిషేధం పడితే.. భవిష్యత్తులో అక్కడ చదువు, వృత్తివ్యక్తిగత అవకాశాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది నిర్దేశిత గడువు ముగిసిన తర్వాత ఏవైనా అనుకోని పరిస్థితుల కారణంగా దేశాన్ని వీడటంలో ఇబ్బం దులు ఏర్పడితే.. చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోకుండా ఉండేందుకోసం యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ను సంప్రదించాలని అధికారులు సూచించారు. కాగా.. అమెరికాలో గడువుకు మించి ఉంటున్నవారు తక్షణమే దేశాన్ని విడిచి వెళ్లిపోవాలని అక్కడి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం గతంలో హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. "అమెరికాలో 30 రోజులకు నిబంధనలకు మించి నివసిస్తున్న వారు కచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే.. నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు.అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి" అని గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నిబంధనలు పాటించకపోతే తక్షణమే దేశం నుంచి పంపిచేస్తామని పేర్కొంది. అంతేకాదు.. ఫైనల్ ఆర్డర్ అందుకొన్న వారు ఒక్క రోజు అధికంగా ఉంటే రోజుకు 998 డాలర్లు ఫైన్, సొంతంగా వెళ్లిపోకపోతే 1,000 నుంచి 5000 డాలర్ల ఫైన్ విధించనున్నారు. జైలు శిక్షను కూడా విధించే అవకాశం ఉందని. వారికి భవిష్యత్తులో చట్టపరమైన మార్గంలో కూడా అమెరికాలోకి ప్రవేశం లభించదని చెప్పింది.

## ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి దెబ్బ



న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల్లో ఇటీవల అధికారం కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీకి మరోసారి గట్టి దెబ్బ తగిలింది. 13 మంది కౌన్సిలర్లు ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేశారు. "ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ" పేరుతో కొత్త పార్టీ ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. సీనియర్ కౌన్సిలర్ ముఖేష్ గోయెల్ ఈ పార్టీకి సారథ్యం వహించే అవకాశం ఉంది. తమకు 15 మంది కౌన్సిలర్ల మద్దతు ఉన్నట్టు కూడా తిరుగుబాటు వర్గం ప్రకటించుకుంది. 2022 ఎంసీడీ ఎన్నికల్లో గెలిచినప్పటి నుంచి ఆప్ అధినాయకత్వం ఎంసీడీలో పలు అవకతలకు పాల్పడిందని, కౌన్సిలర్లకు, పార్టీ నాయకత్వానికి మధ్య తీవ్రమైన అగాధం ఏర్పడిందని తిరుగుబాటు వర్గం ఆరోపించింది. ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసిన కౌన్సిలర్లలో దినేష్ కుమార్ (వార్డ్ నెంబర్ 2), హిమానీ జైన్ (వార్డ్ 153), రునాక్షి శర్మ (వార్డ్ 88), ఉషా శర్మ (వార్డ్ 72), అశోక్ పన్వార్ (వార్డ్ 109), సాహిబ్ కుమార్ (వార్డ్ 107), రాజేష్ కుమార్ లడి (వార్డ్ 99), మనీషా కల్రా (వార్డ్ 33), సుమాని అనిల్ (వార్డ్ 22), అశోక్ కుమార్ పాండే (వార్డ్ 109), ముఖేష్ గోయెల్ (వార్డ్ 15), దేవేంద్ర కుమార్ (వార్డ్ 196), హేమ్‌చంద్ గోయెల్ (వార్డ్ 181), రాణి ఖేడా (వార్డ్ 33) ఉన్నారు. కాగా, ఆప్ నాయకత్వంలో ఎంసీడీ పనితీరుతో తాము అసంతృప్తిగా ఉన్నట్టు కౌన్సిలర్ హిమాని జైన్ తెలిపారు. ఆ కారణంతోనో తాను, మరికొందరు కౌన్సిలర్లు పార్టీకి రాజీనామా చేసి 'ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ' పేరుతో కొత్త పార్టీ ఏర్పాటుకు నిర్ణయించినట్టు చెప్పారు. ఇంతవరకూ 15 మంది కౌన్సిలర్లు రాజీనామా చేశారని, రాబోయే రోజుల్లో మరికొందరు కూడా తమతో కలిసే అవకాశం ఉందని తెలిపారు.

## భారత్‌కు ద్రోహం..
# పాక్‌కు గూఢచర్యం చేస్తున్న విద్యార్థి అరెస్ట్



**ఛండీగఢ్:** దేశ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటూ, పాకిస్తాన్‌కు గూఢచర్యం చేస్తున్న విద్యార్థిని హర్యానా పోలీసులు అరెస్ట్ చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. వివరాల ప్రకారం.. నిందితుడు దేవేంద్ర సింగ్ ధిల్లాన్ హర్యానాలో పాటియాలలో ఉన్న ఖల్సా కళాశాలలో పొలిటికల్ సైన్స్ చదువుతున్నాడు. అయితే, మే 12న ధిల్లాన్.. తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. ఈ విషయం పోలీసులు దృష్టికి చేరడంతో.. కాలేజీకి వెళ్లి ఆరా తీశారు. అనంతరం, అతడిని పోలీసులు అరెస్టు చేశారు. దేవేంద్రసింగ్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్ దర్యాప్తునకు పంపించారు. ఈ క్రమంలో ధిల్లాన్ విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో భాగంగా.. ధిల్లాన్ గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాకిస్తాన్‌కు వెళ్లినట్టు గుర్తించారు. ఈ సందర్భంగా అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు తేలిపింది. ఈ మేరకు నిందితుడు అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు తెలిపాడు. పటియాలా మిలిటరీ కంటోన్మెంట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడు. దీంతో, డబ్బు లావాదేవీలకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. దీనిపై పూర్తి దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల ఉత్తరప్రదేశ్ చెందిన రవీంద్రకుమార్‌కు సైతం ఇలాగే పోలీసులు అరెస్ట్ చేశారు. పాకిస్తాన్‌లోని ఐఎస్‌ఐకు గూఢచర్యం చేస్తున్న కారణంగా రవీంద్రకుమార్‌ను విచారిస్తున్నారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో మెకానిక్‌గా పనిచేస్తున్న రవీంద్రకుమార్ ఓ అమ్మాయితో హానీట్రాప్‌లో చిక్కి.. భారత సైన్యం ఆయుధాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్ అధికారులకు చేరవేశాడు. ఐఎస్ఐ సభ్యులతోనూ అతడు నేరుగా టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. దీంతో, అతడి అంశంలో మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు.

# ఆగస్టు 15న మహిళలకు పండుగ

-మొదటిపేజీ తరువాయి

చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశాం. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు. వనియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగింది. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తాం. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తాం. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తాం.

**నెల రోజుల పాటు యోగా డే..**

ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా దేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలి. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలి. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించా. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని



మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలి.

**వ్యర్థాలతో ఎరువుల తయారీ..**

రైతు బజారులో ఏర్పాటు చేసిన కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీని సీఎం చంద్రబాబు పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. పాణ్యంలో స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక బహిరంగ సభలో పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిన మార్గదర్శలను సన్మానించిన సీఎం చంద్రబాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభితో పాటు కర్నూలు జిల్లాకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేతలను నిలుపుకోనేది ఎలా

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ వరసగా సమావేశాలు పెడుతున్నప్పటికీ నేతలు మాత్రం పార్టీని వీడి వెళ్లిపోవడం ఆగడం లేదు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తాడిపత్రి మున్సిపాలిటీ తప్ప దాదాపు అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు వైసీపీ పరమయ్యాయి. అయితే నాడు అధికారంలో ఉండటంతో పాటు క్యాడర్ కూడా పోటీ పడి పనిచేయడంతో అంతటి విజయం లభించింది. అదే సమయంలో మూడు చోట్ల జరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి పరిస్థితి పూర్తిగా అందరికీ అర్థమయింది. కూటమికి అనుకూల వాతావరణం ఏర్పడిందని, వైసీపీకి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయన్న అంచనాలు వినిపించాయి. కానీ జగన్ మాత్రం గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పెద్దగా పట్టించుకోలేదు. వన్ మ్యాన్ షోతో రెండోసారి విజయం సాధించాలని భావించారు. ఎవరు చెప్పినా తలకెక్కించుకోకపోవడంతోనే గత ఎన్నికల్లో పదకొండు స్థానాలకు పరిమితమయ్యారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత నేతలతో పాటు స్థానిక సంస్థల నేతలు కూడా ఒక్కరూ మిగలడ లేదు. ఇప్పటికే చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలూ కూటమి పరమయ్యాయి. ఛైర్మన్లు, మేయర్లు వారంతట వారే స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. కూటమి అభ్యర్థి ఛైర్మన్ గానో, మేయర్ గానో ఎన్నిక కావడానికి అవసరరమైన మార్గాన్ని వారే సుగమం చేస్తున్నారు. కావాల్సినంత బలం ఉన్నప్పటికీ పార్టీ వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది.ఇక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఆపేందుకు వరసగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించారు. వచ్చేది మన ప్రభుత్వమేనని, అప్పుడు కూడా పదవులు ఇతన్?మని భరోసా



ఇస్తున్నారు. విశాఖ కార్పొరేటర్లతో సమావేశం అయి క్యాంపులకు తరలించినా చివరకు జగన్ మాటలను పెడచెవిన పెట్టి కార్పొరేటర్లు పార్టీని వీడి వెళుతున్నారు. జగన్ ఎంత నమ్మకంగా వచ్చేది మన ప్రభుత్వమేనని చెబుతున్నప్పటికీ ద్వితీయ శ్రేణి నేతలు విస్మరించడం లేదని అనడానికి ఇదొక నిదర్శనం అని చెప్పాలి. జగన్ సొంత జిల్లాలో కూడా నేతలు ఎవరూ ఉండటం లేదు. కడప మేయర్ ను ప్రభుత్వం తొలిగిస్తే, మేయర్ మున్సిపల్ ఛైర్మన్ మాత్రం తనంతట తానే తప్పుకున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచినా వారు సంతృప్తికరమైన పాలన అందించలేకపోయామని అంటున్నారు. తాము మేయర్ గా ఉన్నా, ఛైర్మన్లుగా ఉన్నా తమకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని, కనీసం తమ కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు నిధులు కూడా జగన్ ఇవ్వలేకపోయారని, ఎన్నికల్లో తాము డబ్బు ఖర్చు పెట్టి గెలిచి కూడా నిధులు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డామని చాలా మంది అంటున్నారు. ఎక్కువ మంది నేతలు పార్టీని వీడి వెళ్లడానికి ఆర్థికపరమైన ఇబ్బందులే కారణమి అంటున్నారు. అందుకే జగన్ ఎంత బుజ్జగించినా తాము మాత్రం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి పార్టీల వైపు మొగ్గ చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# జనసేన కోటాలో లింగమనేని

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ, జనసేనలు మంచి అవగాహనతో ముందుకు వెళుతున్నాయి. ఇకపై ఏపీలో ఖాళీ అయ్యే ప్రతి స్థానం కూటమి ఖాతాలోనే పడుతుంది. విపక్ష వైసీపీకి కేవలం పదకొండు స్థానాలు మాత్రమే రావడంతో ఇటు ఎమ్మెల్సీ, అటు రాజ్యసభ స్థానాలు దక్కే ఛాన్స్ లేదు. వచ్చిన వన్నీ కూటమి ఖాతాలోనే పడుతున్నాయి. అయితే ఇప్పటి వరకూ ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలు టీడీపీ, బీజేపీ ఖాతాలోనే పడ్డాయి. వైసీపీ నుంచి రాజీనామా చేసిన నలుగురు రాజ్యసభ పదవుల్లో రెండింటిలో తెలుగుదేశం పార్టీ, రెండింటిలో బీజేపీ దక్కించుకుంది. రాజ్యసభ స్థానాలు మాత్రం జనసేకు దక్కలేదు. అందుకే ఈ సారి ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానంలో ఒకటి జనసేన ఖాతాలో పడనుంది. జనసేనకు ఇప్పటి వరకూ రాజ్యసభలో సభ్యులు లేరు. పార్లమెంటులో ప్రాధాన్యత ఉంది కానీ, రాజ్యసభలో జనసేన ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈసారి ఖాళీ అవుతున్న స్థానంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కన్నేశారని చెబుతున్నారు. వచ్చే ఏడాది జూన్ లో ఆంధ్రప్రదేశ్ నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. అదానీ సన్నిహితుడు పరిమళ్ నత్వాని, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, సానా సతీష్ ల రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఇందులో పరిమళ్ నత్వాన్ని స్థానంలో ఖాళీ అయ్యే రాజ్యసభ పదవిని బీజేపీకి ఇవ్వాలని నిర్ణయించారు. సానా సతీష్ కు తక్కువ కాలమే రాజ్యసభ పదవి ఉండటంతో ఆయనకు టీడీపీ నుంచి రెన్యువల్ చేసే అవకాశముంది. మరొక స్థానం మాత్రం టీడీపీ, బీజేపీలు తీసుకుని ఒకటి మాత్రం జనసేనకు ఇవ్వాలని నిర్ణయించారు. జనసేనకు కేటాయించిన స్థానంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త లింగమనేని రమేష్ కు ఇవ్వాలని



ముందుగానే డిసైడ్ అయినట్లు తెలిసింది. లింగమనేని రమేష్ ఇటు చంద్రబాబుకు, అటు పవన్ కల్యాణ్ కు సన్నిహితుడు కావడంతో ఆయనకు జనసేన నుంచి రాజ్యసభ పదవి ఇవ్వాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. ఎన్నికల ముందు కూటమి ఏర్పాటులో కూడా లింగమనేని రమేష్ కీలకంగా వ్యవహరించారు. లింగమనేని రమేష్ గెస్ట్ హౌస్ లోనే చంద్రబాబు ఉంటున్నారు. అలాగే పవన్ కల్యాణ్ కు కూడా సన్నిహితుడిగా ఉండటంతో ఆయనకు పదవి ఇవ్వాలని ఫిక్స్ అయినట్లు తెలిసింది. అందుకే తన సోదరుడు నాగబాబును రాజ్యసభ పదవికి ఎంపిక చేయాలనుకుని తొలుత భావించినా లింగమనేని రమేష్ కు ఈ స్థానం రిజర్వ్ అవ్వడంతో నాగబాబుకు ఎమ్మెల్సీ ఇచ్చారంటున్నారు. మొత్తం మీద లింగమనేనిని రాజ్యసభకు పంపాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫిక్స్ అయ్యారని చెబుతున్నారు.

## ప్రధాని పర్యటన నేపథ్యంలో నిర్వాహక కమిటీ

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించబోతోంది. ఇలాఉండగా, విశాఖపట్నంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దేను రికార్డు సృష్టించేలా నిర్వహించాలని చంద్రబాబు సర్కారు పట్టుదలతో ఉంది. యోగా డే ప్రకటించి 10 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జూన్ 21న యోగా డే కార్యక్రమంలో ఏపీ నుంచి ప్రధాని మోదీ పాల్గొంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రధాని స్వయంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో దీనిని చరిత్రలో నిలిపోయేలా చేపట్టాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. యోగా డే నిర్వహణపై సీఎం చంద్రబాబు క్యాంపు కార్యాలయంలో అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్ 'యోగా ఫర్ వన్ ఎర్త్... వన్ హెల్త్'. యోగా డే నాడు నిర్వహించే కార్యక్రమం రాష్ట్రంలో యోగ అభ్యాసానికి నాంది పలకాలి. కనీసం రెండు కోట్ల మందికి ఈ కార్యక్రమం చేరాలి. 'యోగాంధ్ర-2025' థీమ్‌తో రాష్ట్రంలో ప్రచారం చేపట్టాలి. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు 'యోగా మంత్' పాటించాలి. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారిని గుర్తిస్తూ సర్టిఫికెట్ ఇవ్వాలి. రాష్ట్రంలోని పాఠశాల, కళాశాల విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు. "ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు అన్ని చోట్లా ప్రజలు యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. సుమారు 2.5 లక్షల మంది యోగాలో పాల్గొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. యోగా చేసేందుకు 68 ప్రాంతాలు గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో 2,58,948 మంది యోగ సాధనకు అవకాశం కల్పిస్తున్నాం" అని అధికారులు వివరించారు. సీఎం మాట్లాడుతూ, 'ఆర్కే బీచ్ నుంచి శ్రీకాకుళం వరకు... బీచ్ పొడవునా అన్ని అనుకూల ప్రాంతాల్లో ప్రజలను ఆహ్వానించండి. ఐదు లక్షల మందితో కార్యక్రమాన్ని నిర్వహించండి' అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## రైతుల కోసమే కూటమి ప్రభుత్వం ఆలోచనలు

-మొదటిపేజీ తరువాయి

పాలకొల్లులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పంట కాల్వలు, డ్రెయిన్ల మరమ్మతులకు కూటమి ప్రభుత్వం రూ.344 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కాల్వల నుంచి మట్టి, తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టామని, ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కాల్వల వెంబడి గ్రావెల్ రోడ్లు, కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తుందని అన్నారు.

## మద్యం కుంభకోణం కేసులో ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలు అరెస్టు

-మొదటిపేజీ తరువాయి

చేసిన సీఐడీ.. శుక్రవారం రాత్రి ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్టు చేసింది. కడప జిల్లాకు చెందిన ధనుంజయరెడ్డి సర్పంచ్‌గా కొనసాగుతూనే అప్పట్లో ఉన్నతస్థాయి ఉద్యోగం సాధించారు. డెహ్రాడూన్ రాష్ట్రంలో ఉద్యోగం సంపాదించడంతో వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ వచ్చారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అయన్ను రాష్ట్రానికి బదిలీ చేయించడంతో అప్పటి నుంచి ఇక్కడే కొలువు చేస్తున్నారు.జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అన్నీ తానై పాలన నడిపించి అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఇందులో భాగంగానే మద్యం కుంభకోణానికి సంబంధించి జగన్‌కు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారనే ఆరోపణలు వచ్చాయి. ఇక కృష్ణ మోహన్‌రెడ్డి విషయానికొస్తే ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో ఇడుపులపాయలో అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారం వైఎస్ కుటుంబాన్ని ఉక్కిరి బిక్కిరి చేసింది. అప్పటికే ఆర్డీవో హోదాలో ఉన్న కృష్ణమోహన్‌రెడ్డి ఇడుపులపాయ అసైన్డ్ భూముల వ్యవహారం తేలిగ్గా పరిష్కరించడంతో ఆయన ఆ కుటుంబానికి మరింత దగ్గరై ఏకంగా తన ఉద్యోగానికి రాజీనామా చేసి వైఎస్ కుటుంబానికి విధేయుడిగా ఉంటూ జగన్ వెంట నడిచారు. మద్యం కుంభకోణానికి సంబంధించి ముడుపుల వ్యవహారంలో కృష్ణమోహన్‌రెడ్డి కీలకంగా వ్యవహించారని సిట్ అధికారులు గుర్తించి అరెస్టు చేశారు.

## ఆ అరెస్ట్‌ల వెనుక కుట్ర కోణం

-మొదటిపేజీ తరువాయి

ఏమీ లేదన్నారు. "రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారు. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ రెడ్డి , కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి వైఎస్ జగన్‌ను అక్రమ కేసులతో జైలులో పెట్టి, ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం" అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైఎస్సార్‌సీపీ నేతలను, గత ప్రభుత్వ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారు. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుంది. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు. ధనుంజయ రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది" అని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

## మెట్రో రైలు ప్రాజెక్టులపై ముందడుగు

**విశాఖపట్టణం :** ఏపీలో మెట్రో రైలు ప్రాజెక్టులపై కీలక ముందడుగు పడింది. పలు విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి భేటీ అయ్యారు. తక్కువ వడ్డీకి రుణం ఇచ్చే బ్యాంకులతో ఎండీ సంప్రదింపులు జరిపారు. ఈ సమావేశానికి కేఎఫ్ డబ్లు, ఏఎఫ్ డీ, ఏడీబీ,




ఎన్డీబీ, ఏఐఐబీ, జైకా, వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు హాజరయ్యారు. వీరంతా విజయవాడలో ప్రతిపాదిత మెట్రో కారిడార్స్ ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విశాఖ మెట్రోకి 6వేల 100 కోట్లు, విజయవాడ మెట్రోకి 5వేల 900 కోట్ల రుణం సమీకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ లో త్వరలో రెండు మెట్రో రైల్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. దీనికి సంబంధించి విశాఖ, విజయవాడలో మెట్రో రైల్ ఏర్పాటు చేయాలని గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఆ తర్వాత ప్రభుత్వం మారిపోయింది. గత ఐదేళ్లు ఈ ప్రాజెక్ట్ గురించి ఎవరూ పట్టించుకోలేదు. తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో మెట్రో రైల్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీనికి సంబంధించి విదేశీ బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. దీంతో త్వరలో మెట్రో రైలు పనులు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి.మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు దీనిపై దృష్టి పెట్టారు. విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. తక్కువ వడ్డీకి ఎవరైతే రుణాలు ఇస్తారో వారితో చర్చలు జరిపి తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని ప్రాజెక్ట్ లను పూర్తి చేయాలని భావిస్తున్నారు. మెట్రో రైలు వెళ్లే ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతానికి మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు రుణాలు ఇచ్చేందుకు ఐఈచి, ంఈఆ, ంఆః, ఔఆః, ంఎః, ఏఎఅం, వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.దాదాపు 1200 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. విశాఖ మెట్రో రైలుకి 6100 కోట్లు, విజయవాడ మెట్రో రైలుకి 5వేల 900 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. తక్కువ వడ్డీకి ఎవరైతే లోన్ ఇస్తారో ఆ బ్యాంక్ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

## సంపాదకీయం

# వెనక్కి తగ్గిన అమెరికా - చైనా

వేలంపాట తరహాలో అమెరికా, చైనాలు ఒకరిపై ఒకరు సుంకాలు పెంచుకుంటూ పోయిన వైనంతో బెంబేలెత్తిన ప్రపంచ మార్కెట్లూ, ఆర్థిక వ్యవస్థలూ నేల చూపులు చూస్తున్న వేళ జెనీవా నుంచి సోమవారం ఒక చల్లని కబురు వినబడింది. ఆర్థికంగా ప్రపంచంలోనే ఒకటి, రెండు స్థానాల్లో ఉన్న ఇరు దేశాలూ ప్రస్తుతానికి వెనక్కి తగ్గాలని నిర్ణయించుకున్నాయన్నదే దాని సారాంశం. ఇది బుధవారం నుంచి అమల్లోకొచ్చి తొంభై రోజులపాటు... అంటే మూణ్ణెల్లపాటు అమల్లో వుంటుందనీ, రెండు దేశాల ప్రతినిధులతో ఏర్పడిన సలహా యంత్రాంగం ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తుందనీ ఉమ్మడి ప్రకటన వివరిస్తోంది. ఈ సలహా యంత్రాంగంలో చైనా తరఫున ఆ దేశ ఉపప్రధాని హె లిఫాంగ్ , అమెరికా తరఫున ఆర్థికమంత్రి స్కాట్ బిసెంట్, వాణిజ్య ప్రతినిధి జెమిసన్ గ్రీయర్‌లుంటారు. మూర?త్వంలో ఎవరికెవరూ తీసిపోని ఈ రెండు పక్షాలూ చివరికేం చేస్తాయన్నది ఇంకా చూడాల్సేవున్నా ఇప్పటికైతే ఒక ముప్పు తాత్కాలికంగానైనా ఉపశమించిందని సంతోషించక తప్పదు. మొన్న జనవరిలో అమెరికాలో అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచీ ప్రపంచాన్ని హడలెత్తిస్తూ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న వరస నిర్ణయాల్లో ఈ సుంకాల పెంపు వ్యవహారం అతి పెద్దది. గత నెల 2 నుంచి అమల్లోకొచ్చిన ఈ పెంపు చైనా మినహా వేరే దేశాలపై తాత్కాలికంగా ఆపేస్తున్నట్టు ట్రంప్ ఆ వెంటనే ప్రకటించారు. కానీ కోడెల పోట్లాటల మధ్య లేగల కాళ్లు విరిగినట్టు అమెరికా%-%చైనా సుంకాల యుద్ధంతో ప్రపంచమంతటికీ సమస్యలు తలెత్తాయి. తాజా ఒప్పందం పర్యవసానంగా అమెరికా విధించిన 145 శాతం సుంకాలు కాస్తా 30 శాతానికి తగ్గుతాయి. అలాగే అమెరికా దిగుమతులపై చైనా విధించిన 125 శాతం సుంకాలు 10 శాతానికి దిగొస్తాయి. ఈ వారం ఆఖరులోగా తాను చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చిస్తానని ట్రంప్ చెప్పటం కూడా సంతోషించదగ్గది. చైనాతో సుంకాల విషయమై చర్చలు సాగుతున్నాయని ఆ మధ్య ట్రంప్ పదే పదే ప్రకటించగా చైనా ఖండించింది. చివరకు స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో చర్చలు సాకారమయ్యాయి. చైనాను దెబ్బతీసే ఉద్దేశం తమకు మొదణ్ణించీ లేదని ట్రంప్ ప్రకటించారు. ఇది స్వాగతించ దగ్గదే అయినా బడాయి మాటనే చెప్పాలి. ఎందుకంటే ఆ దేశాన్ని దెబ్బతీయటం సంగతలా వుంచి అమెరికాలోని తయారీరంగ పరిశ్రమలు ముడిసరుకులు దొరక్క ఇబ్బందులుపడుతూ దివాలా దశకు చేరాయి. ఉద్యోగాలకు కోతబెట్టాయి. వినియోగదారులు సైతం ఉత్పత్తులు అందుబాటులో లేకపోవటంతో పాటు, లభ్యమైన సరుకు ధర ఆకాశాన్నంటడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఉద్యోగాలు కోల్పోయి సతమతమవుతుంటే సరుకును రెట్టింపు, అంతకన్నా ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సి రావటం వారిని కుంగదీసింది. చైనాలోనూ పరిస్థితి ఏమంత సజావుగా లేదు. అనేక కంపెనీలు మూతబడ్డాయి. కొన్ని సంస్థలు ఆగ్నేయాసియా దేశాలకు ఎగుమతులపై దృష్టి సారించాయి. ట్రంప్ అధికారంలోకొస్తూనే దేశంలో యువత ప్రాణాలు తీస్తున్న మత్తు పదార్థం ఫెంటానిల్ విచ్చలవిడిగా దొరకటంలో చైనా పాత్రవుందని ఆరోపిస్తూ ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై 20 శాతం అదనంగా సుంకాలు పెంచారు. గత నెల 2 నుంచి దానికి మరో 34 శాతం జోడించారు. ఇలా తమ నుంచి వెళ్లిన సరుకులపై 54 శాతం సుంకాలు విధించటాన్ని జీర్ణించుకోలేని చైనా దానికి ప్రతీ కారంగా అమెరికా దిగుమతులపై 34 శాతం మేర అదనపు సుంకాలు విధించింది. ఇక అక్కడి నుంచి ఇద్దరిమధ్యా 'చంపుడు పందెం' మొదలైంది. నిజానికి ట్రంప్‌కు ముందు ఫెంటానిల్‌తో చైనాకు లంకె పెట్టినవారెవరూ లేరు. అధ్యక్ష ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాలను ఆశించి ఆయన దాన్ని ఎక్కువచేసి చూపారు. మొత్తానికి అమెరికా 145 శాతం, చైనా 125 శాతం సుంకాల దగ్గర ఆగాయి. ఇప్పుడు కుదిరిన ఒప్పందం పర్యవసానంగా గంపగుత్తగా అన్ని రకాల సరుకులపైనా సుంకాలు తగ్గిపోవు. చైనా సరుకులపై అమెరికా విధించిన 30 శాతం సుంకాలు కొనసాగుతాయి. అలాగే విద్యుత్ వాహనాలు, ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ఇంతకన్నా ఎక్కువగానే సుంకాలున్నాయి. అవన్నీ గత కొన్ని సంవత్సరాల్లో విధించినవి కనుక ఈ ఒప్పందం వాటి జోలికిపోదు. అవతలిపక్షం నుంచి ఎలాంటి రాయితీలూ పొందకుండా, తమకనుకూలమైన ముగింపు వైపుగా చర్యలేమీ కనబడకుండా ఒప్పందానికి రావటం బలహీనతను సూచిస్తుంది తప్ప బలాన్ని కాదు. ప్రస్తుత ఒప్పందం వ్యూహాత్మకమైనదని చెప్పుకున్నా, ముమ్ముందు దేశానికేదో ఒరుగుతుందని అంటున్నా... అధిక సుంకాల మోత నుంచి వెనక్కి తగ్గమని ట్రంప్‌పై దేశంలో అన్నివైపుల నుంచీ ఒత్తిళ్లు వచ్చాయన్నది వాస్తవం. నిరుటి గణాంకాలు గమనిస్తే రెండు దేశాలూ వాణిజ్య పరంగా పరస్పరం ఆధారపడినవేనని తెలుస్తుంది. చైనా ఎగుమతుల్లో అమెరికా వాటా 12.9 శాతం. అలాగే అమెరికా మొత్తం ఎగుమతుల్లో చైనా వాటా 14.8 శాతం. కెనడా, మెక్సికోల తర్వాత స్థానం చైనాదే. అధిక సుంకాల యుద్ధం చివరకు ప్రపంచ ఆర్థికాభివృద్ధిని మందగింపజేస్తుందని, ఉత్పత్తుల కొరతను సృష్టించి ద్రవ్యోల్బణానికి దారితీస్తుందని... ఇదంతా చిట్టచివరకు అమెరికాను మాంద్యం ఊబిలోకి నెడుతుందని నిపుణులు మొదణ్ణించీ హెచ్చరిస్తూనే ఉన్నారు. సర్వజ్ఞుణ్ణని భావించేవారికి చెప్పటానికి ప్రయత్నించటం వృథా ప్రయాస. ఏదైనా అనుభవంలోకొస్తే తప్ప తత్వం బోధపడదు. మొత్తానికి ఈ చర్చల వల్ల ఇప్పటికైతే అర్థవంతమైన పరిష్కారం లభించలేదు. ముమ్ముందు ఏమవుతుందన్నది రెండు దేశాల విజ్ఞతకూ పరీక్ష.

# అణ్వస్త్రాలు.. అట్టకత్తులు కావు!



పహల్గాం మారణహోమం అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య నేపథ్యంలో భారత్–పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తిన సంగతి తెలిసిందే. ఈ ఉద్రిక్తతల సమయంలో పాకిస్థాన్ అనాలోచితంగా అణ్వస్త్రాల ప్రస్తావన తెరపైకి తేవడం కూడా తెలిసిందే. పాకిస్థాన్ అణ్వస్త్రాల ప్రస్తావన తేవడం చాలా ఆశ్చర్యం, ఆందోళన కలిగించవలసిన విషయం. పాకిస్థాన్, భారత్ వద్ద అణ్వస్త్రాలున్న సంగతి ప్రపంచానికి తెలుసు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల వేళ అణ్వాయుధాల ప్రస్తావన తేవడం ఆషామాషీ వ్యవహారం కాదు. అణ్వస్త్రాలున్న రెండు పొరుగు దేశాల మధ్య ఉద్రిక్తతల వేళ ఆ ఆయుధాల ప్రస్తావన తేవటం అంటే ఆ ఆయుధాలను వాడతామని చెప్పటమే కదా! అటువంటి ఆలోచనే విస్మయం కలిగించే విషయం. ఇది అత్యంత బాధ్యతారహితమైన ఆలోచన. ఎందుకంటే అణ్వాయుధాలను ప్రయోగించి యుద్ధం చేస్తే గెలిచేవారు ఉండరు. యుద్ధాలు గెలవాలనే చేస్తారు ఎవరైనా. యుద్ధం ద్వారా ఏ సమస్యా పరిష్కారం కాలేదు చరిత్రలో. యుద్ధంలో గెలుపు మరో కొత్త సమస్యకు పురుడు పొయ్యటం మనకు తెలుసు. అయినా యుద్ధం చెయ్యటం మానుకోలేకపోతున్నాడు మనిషి. అణ్వాయుధాలను వాడితే గెలుపు అనేది ఉండదు. మనకు పాకిస్థాన్‌తో తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో విజ్ఞులైన నమస్తే తెలంగాణ పాఠకులకు, సామాన్య ప్రజలకు అణ్వాయుధాల మీద అవగాహన కలిగించటమే ఈ వ్యాసం ఉద్దేశం. అణ్వస్త్రాల గురించి తెలుసుకోవాలంటే ముందు ఎన్‌పీటీ అనే దాన్ని గురించి అర్థం చేసుకోవాలి. అణ్వస్త్రాల విషయంలో ప్రపంచవ్యాప్తంగా ఇది అత్యంత కీలకమైన అంశం. ఎన్‌పీటీ అంటే న్యూక్లియర్ నాన్ ప్రొలిఫరేషన్ ట్రీటీ. అంటే అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధక ఒప్పందం. అణ్వస్త్రాలకు సంబంధించిన సాహిత్యం అంతా ఆంగ్లంలో ఉన్నది. పదజాలం కూడా ఎక్కువగా ఆంగ్లంలోనే ఉంది. వీలైనంత వరకు తెలుగులోకి మార్చి చెప్తాను. ఎన్‌పీటీ అనేది చాలా మంది విని ఉంటారు, అందులో ఏముందో లోతుగా తెలియకపోయినా. ఇక్కడ ఎన్‌పీటీని లోతుగా పరిశీలిద్దాం. 1968లో ఈ ఎన్‌పీటీ ఒప్పందానికి ప్రపంచదేశాలు సంతకం చేసి ఆమోదం తెలిపే ప్రక్రియ మొదలైంది. ఈ ఒప్పందం 1970 మార్చి 5వ తేదీన అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం 1967 జనవరి 1కి ముందు అణు విస్ఫోటనం చేసిన దేశాలు అణ్వస్త్ర దేశాలుగా గుర్తింపు పొందాయి. వాటిని న్యూక్లియర్ వెపన్ స్టేట్స్ అంటే అణ్వస్త్రాలు కలిగిన రాజ్యాలు అంటారు. మిగిలిన దేశాలను నాన్ న్యూక్లియర్ వెపన్ స్టేట్స్ అనగా అణ్వస్త్రాలు లేని రాజ్యాలుగా పరిగణిస్తారు. మిగతా దేశాలు ఏవైనా 1967 తర్వాత అణ్వస్త్రాలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ ఆ దేశాలను ఈ ఒప్పందం అణ్వస్త్రాలు ఉన్న దేశాలుగా గుర్తించదు. భారత్, పాకిస్థాన్ లాంటి దేశాలు ఈ కోవకే వస్తాయి. ఇదో రకమైన న్యూక్లియర్ ఫ్యూడలిజం. న్యూక్లియర్ వెపన్ స్టేట్స్ అన్న గుర్తింపు పొందిన దేశాలు ఐదు మాత్రమే. అవి అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా. విచిత్రం ఏమంటే ఈ ఐదు దేశాలు ఐరాసలోని అతి కీలకమైన భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలే. ఎందుకు విచిత్రమో కొద్దిసేపు తర్వాత వివరిస్తాను. 1967 తర్వాత అణు విస్ఫోటనం చేసిన దేశాలను అణ్వస్త్ర దేశాలుగా ఈ ఎన్‌పీటీ ఒప్పందం గుర్తించదు. అణ్వస్త్రాలకు సంబంధించి అత్యంత కీలకమైన ఒడంబడిక పత్రం ఇది. ఈ ఒప్పందానికి దాదాపు 200 దేశాలు సంతకాలు చేశాయి. అంటే ఒప్పంద నియమాలను పాటించటానికి అంగీకరించాయి. 1970 తర్వాత అణు విస్ఫోటనం చేసి అణ్వాయుధాలు తయారు చేసినట్టు గుర్తింపు పొందిన దేశాలు కొన్ని ఉన్నాయి. అటువంటి దేశాల్లో భారత్, పాకిస్థాన్ ముఖ్యమైనవి. భారత్ పాకిస్థాన్ ఎన్‌పీటీ ఒప్పందాన్ని వ్యతిరేకించాయి. ఎందుకంటే 1970 తర్వాత విస్ఫోటనం చేసిన దేశాలను అణ్వస్త్ర దేశాలుగా ఈ ఒప్పందం గుర్తించదు. అలా గుర్తింపు పొందిన ఐదు దేశాలకు ఉండే సదుపాయాలు, మినహాయింపులు ఈ దేశాలకు ఉండవు. అందుకే ఎన్‌పీటీ వివక్షతో కూడుకున్న ఒప్పంద పత్రం అని ముఖ్యంగా భారత్ వాదన. ఎన్‌పీటీ ఒప్పందం మీద సంతకం చెయ్యటమంటే మనకున్న అణ్వస్త్రాలను నిర్వీర్యం చేసి మన ఆయుధాగారాలను అంతర్జాతీయ పరిశీలనకు తెరిచి ఉంచాలి. ఈ నిబంధన అణ్వస్త్ర దేశాలుగా గుర్తింపు పొందిన ఐదు దేశాలకు వర్తించదు. 1967కి ముందు విస్ఫోటనం చేసిన దానికి ఉన్న పవిత్రత ఏమిటీ, ఆ తర్వాత విస్ఫోటనం జరిపిన దేశాలు చేసిన పాపం ఏమిటనేది ఈ ఒడంబడికకు ఉన్న ముఖ్యమైన బలహీనత. కడుపునిండా చద్దన్నం తిన్న అమ్మకు ఇతరుల ఆకలి ఏమి తెలుస్తుందన్న సామెత గుర్తుకు వస్తుంది ఈ ఒడంబడిక పదజాలం చూస్తుంటే. అణ్వస్త్రాలు కలిగిన ఐదు దేశాలను ఇంతకుముందు విచిత్రం అనుకున్నాం కదా. ఎందుకు విచిత్రం అంటే భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలు ఐరాస ఆశయాల సాధనలో ముఖ్య భూమిక పోషించాలి. ఏమిటి ఆ ముఖ్య భూమిక అంటే? సభ్యదేశాల మధ్య యుద్ధాలను నిరోధించటం, శాంతిని స్థాపించటం. కోల్డ్‌వార్ యుగంలో నాటో అన్న పేరుతో అమెరికా ఒకవైపు, వార్సా ప్యాక్ట్ అన్న పేరుతో అలనాటి సోవియెట్ యూనియన్ మరోవైపు ప్రపంచాన్ని అల్లకల్లోలానికి గురిచేశాయి. తద్వారా అనేక దేశాలు ఆయుధాలు ఏర్పాటు చేసుకునే పోటీ వాతావరణానికి శ్రీకారం చుట్టాయి. దెయ్యాలు వేదాలు వల్లించటం అంటే ఇదే కదా! ఎన్‌పీటీలో మూడు ముఖ్యమైన అంశాలున్నాయి. అవి: ఆయుధాల వ్యాప్తిని అరికట్టడం, నిరాయుధీకరణ, అణుశక్తిని శాంతియుత ప్రయోజనాల కోసం వాడుకోవటం. ఒడంబడికలో ఉన్న ఆశయాలేవీ నెరవేరలేదు 55 ఏండ్ల తర్వాత కూడా. అంటే మన దేశంలో వరకట్న నిరోధక చట్టం లాంటిది ఈ ఎన్‌పీటీ ఒడంబడిక! భారత్, పాకిస్థాన్ ఈ ఒడంబడికను అంగీకరించలేదు గనుక ఇందులోని నిబంధనలు ఈ దేశాలకు వర్తించవు. అయితే ఇక్కడ ముఖ్యంగా గమనించవలసినది ఏమంటే అణ్వస్త్రాలు భద్రత కోసం కన్నా కూడా భయం కలిగించటానికి ఏర్పాటు చేసుకోవటమనే విషయం. నా వద్ద అణ్వస్త్రాలు ఉన్నాయి. నా జోలికి వచ్చావంటే జాగ్రత్త అనేది ఇక్కడ సూత్రం. అంటే, ఇవి నాకు బలాన్నివ్వవు. కానీ, నేనంటే భయాన్ని కొల్పుతాయన్నమాట. మరి రెండు పొరుగు దేశాలైన భారత్–పాకిస్థాన్ వద్ద అణ్వస్త్రాలు ఉన్నప్పుడు ఒకరిని చూసి మరొకరు జాగ్రత్తగా ఉండాలి కదా! కానీ, పాకిస్థాన్ పసి పిల్లాడి మాదిరిగా మా దగ్గర అణ్వాయుధాలు ఉన్నవని అదేపనిగా అరవటం దేనికి సంకేతం? మేము ఆ ఆయుధాలను వాడటానికి వెనకాడమని చెప్పటమే కదా! మరి భారత్ వద్ద కూడా ఉన్నవి కదా! పాకిస్థాన్ కంటే భారత్ వద్దే ఎక్కువ ఉంటాయి కదా అణ్వాయుధాలు. మరి భారత్‌ను బెదిరించటం ఏమిటి? ఇక్కడ గమనించవలసిన మరో ముఖ్యమైన విషయం ఏమంటే భారత్ ఎప్పుడూ అణ్వస్త్రాల ప్రస్తావన తీసుకురాదు. అందరూ అంగీకరించే విషయాన్ని నిరూపించవలసిన అవసరం ఏమున్నది? ఇక్కడ అణ్వాయుధాల పట్ల భారత్ వైఖరిని గురించి తెలుసుకోవాలి. ఈ విషయంలో భారత్ ఒక స్వీయ నియంత్రణ సిద్ధాంతాన్ని (న్యూక్లియర్ డాక్ట్రిన్) ఏర్పాటుచేసుకున్నది. అందులోని ముఖ్యమైన అంశం నాన్ ఫస్ట్ యూజ్. అంటే, మొదటగా మేము అణ్వస్త్రాలను యుద్ధంలో ప్రయోగించబోమనేది భారత్ విధానం. ఎవరైనా మా మీద ప్రయోగిస్తే తిరిగి మా అణ్వాయుధాలను ప్రయోగించటానికి వెనుకాడం. కానీ, మేము మాత్రం మొదటగా ప్రయోగించబోమనేది మొదటి సూత్రం. రెండవది అణ్వస్త్రాలు లేని దేశం మీద అణ్వస్త్రాలను ప్రయోగించం అనేది. ఇంతకు మించిన స్వీయ నియంత్రణ ఏముంటుంది? ఇది అత్యంత బాధ్యతాయుతమైన అణు ప్రవర్తన అనటంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. మన అణ్వస్త్ర ధర్మాన్ని రూపొందించింది కె.సుబ్రహ్మణ్యన్ అనే అణ్వస్త్ర వ్యూహకర్త. ఆయన కుమారుడే నేటి మన విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్! ఒక్క మాటలో చెప్పాలంటే ఏ దేశానికైనా అణ్వాయుధాలు ఇతరులు మనజోలికి రాకుండా భయపెట్టే సాధనమే గానీ మనకు భద్రత కల్పించే వ్యవస్థ కాదు. దీన్నే దౌత్య భాషలో డిటరెన్స్ అంటారు. అంటే మనకు ఉత్సాహాన్ని పెంచేదానికన్నా ఇతరులను నిరుత్సాహపరచటం అన్న మాట. కానీ, పాకిస్థాన్ ఈ డిటరెన్స్ అన్న మాటను అర్థం చేసుకోకుండా కోతికి కొబ్బరికాయ దొరికినట్టు, పిచ్చోడి చేతిలో రాయి అన్నట్టు మాటిమాటికీ భారత్‌ను అణ్వస్త్రాలతో బెదిరించటం హాస్యాస్పదంగా ఉన్నది. భారత్ దగ్గర ఉన్న అణ్వాయుధాలు దీపావళి పండుగ చేసుకోవటానికి కాదు గదా! ఇక్కడ వాస్తవం ఏమంటే అణ్వస్త్రాలు ఎవరు ముందువాడినా, ఎవరు తర్వాత వాడినా, ఎవరూ మిగిలి ఉండరు. అణ్వస్త్రాలు 1945లో మొదటిసారి జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి మీద ప్రయోగించినప్పుడు, అవి చాలా పరిమిత శక్తి కలిగిన ఆటంబాంబులు. 1945లో వాడిన 'చిన్న బాలుడు', 'దొడ్డ మనిషి' అన్న పేర్లు ఉన్న ఆటం బాంబుల విధ్వంసం హిరోషిమా నాగసాకి నగరాలు వాటి చుట్టుపక్కల ప్రాంతాలకు పరిమితమైనది. కానీ, 1945 తర్వాతి కాలంలో అణ్వస్త్రాలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినది. నేటి అణ్వస్త్రాలు'చిన్న బాలుడు, దొడ్డ మనిషి' కన్నా చాలా శక్తివంతమైన ఆయుధాలు. ఈ ఆయుధాలను ప్రయోగిస్తే గెలిచేవారుండరు. ఇరువైపులా ఊహించలేనంత వినాశనమే. మ్యూచువల్లి అష్యూర్డ్ డిస్ట్రక్షన్ (%హీూణ%) అంటారు న్యూక్లియర్ పరిభాషలో. అంతటి వినాశన శక్తి కలిగిన ఆయుధాలు మావద్ద ఉన్నవని పాకిస్థాన్ అదే పనిగా అరవటం తాటాకు చప్పుడా లేక తెగింపునకు నిదర్శనమా? ఇటువంటి బాధ్యతా రాహిత్య ప్రవర్తనను ప్రపంచం ముక్తకంఠంతో ఖండించాలి. ఈ విషయం మీద నెలకొన్న నిశ్శబ్దాన్ని చూస్తుంటే ముక్తకంఠంతో పాకిస్థాన్‌ను ఖండించటానికి ప్రపంచం సిద్ధమా? అనేది సందేహమే. అది నిజంగా ప్రపంచం మొత్తానికి పట్టిన దురదృష్టం. ఏ దేశానికైనా అణ్వాయుధాలు ఇతరులు మన జోలికి రాకుండా భయపెట్టే సాధనమే గానీ మనకు భద్రత కల్పించే వ్యవస్థ కాదు. దీన్నే దౌత్య భాషలో డిటరెన్స్ అంటారు. అంటే మనకు ఉత్సాహాన్ని పెంచేదానికన్నా ఇతరులను నిరుత్సాహపరచటం అన్న మాట. కానీ, పాకిస్థాన్ ఈ మాటను అర్థం చేసుకోకుండా పిచ్చోడి చేతిలో రాయి అన్నట్టు మాటిమాటికీ భారత్‌ను అణ్వస్త్రాలతో బెదిరించటం హాస్యాస్పదం.

# మళ్లీ చైనా 'నామకరణోత్సవం'

కయ్యానికి కాలుదువ్వటం, గిల్లికజ్జాలకు దిగటం చైనాకు అలవాటైన విద్య. అందులో భాగంగానే మన అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాలకు మాండరిన్ పేర్లు తగిలించి మళ్లీ పేచీకి దిగింది. తమ దేశంలో పేర్లు మార్చుకుంటే అది అంతర్గత వ్యవహారమవుతుంది. దాని వెనక ఏ సెంటిమెంటువున్నదో బయటివారికి అనవసరం. కానీ పొరుగు ప్రాంతాలకు కొత్త పేర్లు ఆలోచించే భారాన్ని ఎందుకు నెత్తినేసుకున్నట్టు? ఏదైనా ప్రాంతాన్ని సొంతం చేసుకునేముందు ఆ ప్రాంతానికి తమదైన పేరు తగిలిస్తే సరిపోతుందని చైనా నేతలు భావిస్తున్నట్టున్నారు. సంబంధాలు మెరుగుపడతాయనుకున్న ప్రతిసారీ కొత్త పేచీకి దిగటం చైనాకు రివాజైంది. 2020లో గల్వాన్ లోయలో అకారణంగా ఘర్షణ లకు దిగి మన జవాన్లు 20మందిని బలితీసుకుంది. తాను కూడా మన జవాన్ల చేతుల్లో భారీ నష్టం చవిచూసింది. చర్చోపచర్చల తర్వాత ఇప్పుడిప్పుడే సంబంధాలు మెరుగవుతు న్నాయి. మానస సరోవర యాత్రకు మన యాత్రికులను అనుమతిస్తామని నాలుగేళ్ల తర్వాత ఇటీ వలే చైనా ప్రకటించింది. ఈలోగానే హఠాత్తుగా ఈ వివాదాన్ని తెరపైకి తెచ్చింది. అరుణాచల్‌పై ఏదోరకంగా ఆధిప త్యాన్ని చాటుకునే ప్రయత్నం చేయటం, దాన్ని 'వివాదాస్పద ప్రాంతం'గా అభివర్ణించటం చైనా ఎప్పుడూ మానుకోలేదు. ఇరు దేశాల మధ్యా సుహృద్భావ సంబంధాలు ఏర్పడి అయిదు దశాబ్దాల వుతోంది. శిఖరాగ్ర సమావేశాలు జరగటం, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కుదరటం, ఇరువైపులా పౌరులు రాకపోకలు సాగించటం వంటివన్నీ కొనసాగుతున్నాయి. కానీ మన అధినేతలెవరైనా అరుణాచల్ వెళ్లినప్పుడల్లా మతిభ్రమించినట్టు గొడవకు దిగటం అలవాటైంది. గగనతలాన్ని అతిక్రమించి అరుణాచల్‌లోకి చైనా యుద్ధ విమానాలు చొచ్చుకురావటం కూడా షరా మామూలే. ఈ చిత్ర విచిత్ర విన్యాసాల్లో భాగమే అరుణాచల్‌లోని ప్రాంతాలకు కొత్త పేర్లు పెట్టడం. మొదటగా 2017లో దీన్ని ప్రారంభించింది. అటు తర్వాత 2021నుంచి వరసగా ఇదే పని చేస్తోంది. మళ్లీ తాజాగా మరోసారి తన పైత్యాన్ని ప్రదర్శించింది. 2017లో మొత్తం ఆరు ప్రాంతాలకు కొత్త పేర్లు పెట్టింది. ఇంచుమించు ఆ రాష్ట్రం నలుదిక్కులావున్న ప్రాంతాలు ఇందులో ఉన్నాయి. 2021లో 15 జనావాస ప్రాంతాలూ, నాలుగు పర్వతాలూ, రెండు నదులూ, ఒక పర్వతప్రాంత మార్గమూ ఎంపిక చేసుకుని మాండరిన్ పేర్లు పెట్టింది. 2023లో 11, ఆ మరుసటేడాది 30 ప్రాంతాలు ఎంపిక చేసుకుని పేర్లు మార్చింది. తాజాగా 27 ప్రాంతాలకు చైనా కొత్త పేర్లు పెట్టింది. ఇందులో రెండు భూభాగాలూ, రెండు జనావాస ప్రాంతాలూ, అయిదు పర్వత శిఖరాలూ, రెండు నదులతోసహా అనేకం ఉన్నాయి. ఈసారి అదనపు విశేషం ఏమంటే... వీటిని పాలనాపరమైన సబ్ డివిజన్లుగా విభజించి ఏవి ఏ పరిధిలోకొస్తాయో ఏకరువు పెట్టింది. పైకి చూడటానికి ఇదంతా తెలివితక్కువతనంగా, పనికిమాలిన చర్యగా అనిపించవచ్చు. కానీ భవిష్యత్తులో ఆ ప్రాంతాలు తనవేనని దబాయించటానికే ఇంత శ్రమ తీసుకుంటున్నదని వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులంటారు. దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో దీవులకు కూడా ముందు ఈ మాదిరిగానే పేర్లు తగిలించి, అటుతర్వాత అవి ఎప్పటినుంచో తమవని పేచీకి దిగింది. జపాన్‌తోనూ సెంకాకు దీవుల విషయంలో ఇదే మాదిరిగా గొడవ ప్రారంభించింది. అరుణాచల్‌లో దాదాపు 90,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని తనదిగా చెప్పుకోవటం చైనాకు ఎప్పటినుంచో అలవాటు. మన దేశం బ్రిటిష్ వలసపాలకుల ఏలుబడిలోవుండగా 1914లో సిమ్లాలో భారత్, టిబెట్‌ల మధ్య సరిహద్దు ఒప్పందం కుదిరింది. దాని ఆధారంగా ఉనికిలోకొచ్చిన మెక్‌మెహన్ రేఖ రెండు ప్రాంతాలనూ విభజిస్తుంది. ఆ సమయంలో చర్చల్లో పాల్గొన్న చైనా ప్రతినిధి ఇందుకు ఆమోదం తెలిపేందుకు నిరాకరించాడు. అంతర్జాతీయ ఒప్పందాలు కుదుర్చు కునే స్వాతంత్ర్యం టిబెట్‌కు లేదని వాదించాడు. 1949లో అక్కడ కమ్యూనిస్టులు అధికారంలోకొచ్చాక వారు కూడా ఈ వాదననే తలకెత్తుకున్నారు. చారిత్రకంగా అరుణాచల్... టిబెట్‌లో అంతర్భాగమని చెబుతూ అందుకు తవాంగ్, లాసాల్లోని బౌద్ధారామాల మధ్య ఉన్న సంబంధాలను ఏకరువు పెడుతోంది. అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌గా భావిస్తూ తనదైన మాండరిన్‌లో జంగ్నాన్ అనటం, అక్కడివారికి విడి వీసాలు జారీచేయటం కూడా పాత ధోరణే. ఒకపక్క వాస్తవాధీనరేఖ వద్ద అయిదేళ్ల క్రితం జరిగిన ఘర్షణలపై చర్చలు సాగుతూ, ఇప్పుడి ప్పుడే సాధారణ పరిస్థితులు ఏర్పడుతుండగా మళ్లీ పేర్ల జోలికి పోవటంలో మతలబువుంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు చైనా అందించిన ఆయుధ సామగ్రి సంగతి వెల్లడైంది.

# విద్యుత్తుకు అంతరాయం.. వినియోగదారులకు తీరని కష్టం..!

రాత్రి పది గంటలు దాటితేనే విద్యుత్ సరఫరా
ఉక్కపోత, దోమల మోతతో ప్రజల ఆపసోపాలు
రూ. కోట్లు ఖర్చు చేస్తున్న తప్పని అవస్థలు



**పాలకొల్లు, మే 17, ( జిల్లా స్టాఫ్ రిపోర్టర్), ప్రజాజ్యోతి న్యూస్:** ప్రస్తుత ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. అదే క్రమంలో విద్యుత్ సరఫరా అంతరాయంతో వినియోగదారుల కష్టాలు అన్ని ఇన్ని కావు. కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి. గంటల వ్యవధిలో విద్యుత్తుకు అంతరాయం కలగడంతో పగలు ఎండ వేడిమికి.. రాత్రి ఉక్కపోతకు నానా అవస్థలు పడాల్సిందే. కొద్దిపాటి గాలి వేస్తే చాలు కరెంటు పోయినట్లే. రోజు (24 గంటల)లో సింహభాగం కరెంటు లేకపోయినా విద్యుత్ బిల్లులు మాత్రం మండిపోతున్నాయి అని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు రాత్రి 10 దాటితేనే గాని విద్యుత్తు లేని పరిస్థితి. పొద్దస్తమాటు పనిచేసి భోజనం చేసి పండుకుందామంటే కరెంటు లేక ఉక్కపోత.. దోమల మోతతో ఆరు బయట ఆపసోపాలు పడుతున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు అని వినియోగదారులు విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మెరుగైన విద్యుత్తు సరఫరా ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో అల్ప విద్యుత్, సరఫరా అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రతి గ్రామంలోనూ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసింది. పాలకొల్లు నియోజకవర్గంలో రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇలాకాలో పెద్ద మొత్తంలో పరివర్తకాల ఏర్పాటుతోపాటు పాలకొల్లు పట్టణంలో విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేశారు. కానీ సరఫరాలో అంతరాయం మాత్రం పెరగడం గమనార్హం. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో తీవ్ర జాప్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుని ముఖ్యంగా రాత్రివేళలో పూర్తిస్థాయి విద్యుత్ సరఫరా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వైస్సార్ కాలనీలో దారి ఏర్పాటు చేయడంలో కాలయాపన చేస్తున్న అధికారులు.

గత మూడు నెలలుగా అధికారులను సంప్రదించినా అదుగో, ఇదుగో అంటూ మాట దాట వేస్తున్న రెవిన్యూ అధికారులు.
దారిసమస్య పరిష్కరించకుంటే ఆందోళన చేపడతాం సిపిఎం డిమాండ్.






**పోడూరు, మే 17, ప్రజాజ్యోతి న్యూస్.** వైయస్సార్ కాలనీలో వెంటనే దారి ఏర్పాటు చేయాలని సిపిఎం పోడూరు మండలకమిటి డిమాండ్ చేశారు .
పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం చంద్రరాజు చెరువుకి ఆనుకొని ఉన్న వైయస్సార్ కాలనీ కి దారి ఏర్పాటు కి ఇటీవలే జరిగిన ప్రజా చైతన్య సైకిల్ యాత్ర కొనసాగింపులో భాగంగా శనివారం వైయస్సార్ కాలనీలో వెంటనే దారి ఏర్పాటు చేయాలని మూడురోజులుగా తాహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ ను సిపిఎం మండల కమిటి బృందం కలిసినప్పటికి కనీసం కాలనీ వైపు చూడడానికే మనస్సురాని అధికారులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గత 2నెలలక్రితం కలెక్టరెట్ నుండి తాహసీల్దార్ కు వచ్చిన నివేదికను ఆచరణలో పెట్టకపోవడం దీని వెనుక అధికారపార్టీ అండదండలతోనే అధికారులు పనిచేస్తున్నారని వాపోయారు. విషయాలపై మరోసారి అధికారులకు మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు, పిల్లి ప్రసాద్, బూరాబత్తులవెంకట్రావు ఆయనకు వివరించారు. వచ్చి పరిశీలిస్తామని, రేపు, మాపు అంటూ కుంటు సాకులు చెపుతూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తే కాలు పెట్టలేని పరిస్థితి, విద్య, వైద్యం పొందలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు కాలనీవాసులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి కాలానికీ దారి చూపాలని, మౌలిక సదుపాయలు కల్పించాలని డిమాడ్ చేశారు. తక్షణం అధికారులు స్పందించకుంటే ఉధృతం తప్పదని వారు హెచ్చరించారు.

# క్షేత్ర స్థాయిలో మాదక ద్రవ్యాల నియంత్రణకు 'సంకల్పరథం'తో ప్రచారం..

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను యువతకు వివరించి, వారిని మాదకల్పం' కార్యక్రమాన్ని మరింత చేరువ చేసి, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంకల్పించి ప్రత్యేకంగా 'సంకల్ప రథం' ను రూపొందించి, రాష్ట్ర హెరింశాఖామాత్యులు చేతులు మీదుగా ప్రారంభించినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సంకల్ప రథంతో ప్రజల్లో మరింత చైతన్యం తీసుకొని వచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా రోజూ ఒక మండలాన్ని సందర్శించి, స్థానిక పోలీసు స్టేషను అధికారి మరియు సిబ్బంది సహకారంతో ఉదయం కళాశాలల్లో వాహనాన్ని నిలిపి, విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించనున్నామన్నారు. అదే విధంగా సాయంత్రం సమయాల్లో అదే మండలంలోని ముఖ్య ప్రాంతం లేదా కూడలిలో వాహనాన్ని నిలిపి, ప్రజలకు, యువతకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను వివరిస్తూ వారిలో చైతన్యం నింపుతున్నామన్నారు. జనవరి1 నుండి మే14 వరకు జిల్లా వ్యాప్తంగా 155 స్కూల్స్ ను సందర్శించి, 32,226 మంది విద్యార్థులకు మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాలను వివరించి, వాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించామన్నారు. అదే విధంగా 190 ప్రాంతాలు/కూడళ్ళలో 'సంకల్ప రథం'తో 18,953 మంది ప్రజలకు మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి, అవగాహన కల్పించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక షెడ్యూలును రూపొందించడం జరిగిందన్నారు. షెడ్యూలు ప్రకారం స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతీ రోజూ ఒక మండలంలోని ఒక కళాశాల, ముఖ్య కూడలిలో వాహనాన్ని నిలిపి, మాదక ద్రవాలవలన కలిగే దుష్ప్రభావాలను వీడియోలు ప్రదర్శించి, వివరించనున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలను సంకల్ప రథం సందర్శించే విధంగా షెడ్యూలు రూపొందించామని, సంకల్ప రథంతో వీడియోలను ఆయా మండలాల్లో ప్రదర్శించి, ప్రజలు, యువతకు రహదారి భద్రత, మహిళల భద్రత, సైబరు మోసాలు పట్ల అవగాహన కల్పించి, వారిని చైతన్యపర్చనున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.







## ఉచిత స్కానింగ్ ప్రోగ్రాంను పరిశీలించిన మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి





**బద్వేల్ మే 17 (ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందించే వైద్యసేవలు రికార్డులు నిర్వహణ అంశాలపై మున్సిపల్ కమిషనర్ డాక్టర్ శరత్ చంద్ర మరియు పీహెచ్ సి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ల్యాబ్ , ఫార్మసీ మరియు పీ.హెచ్.సి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నిపరీక్షలు (లిక్విడ్ ప్రొఫైల్, కిడ్నీ ఫంక్షన్ టెస్టు, లివర్ ఫంక్షన్ టెస్టు, షుగర్ మొదలయిన అన్నిరకాల టెస్టులు )అధునాతనమైన పరికరాల ద్వారా ఉచితముగా చేసి మందులు కూడా ఉచితముగా ఇచ్చారు. అదే విధంగా ఈ రోజు ప్రధాన మంత్రి సురక్ష యోజన కార్యక్రమం కింద ప్రముఖ ప్రఖ్యాత ప్రసూతి మరియు గర్భ సంబంధిత వ్యాధి నిపుణులు డాక్టర్ శివ లలిత గారిచే ఉచిత స్కానింగ్ కార్యక్రమం ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి ,డాక్టర్ లను సిబ్బందినీ అభినందించారు. ఉచితముగా కలిపించే ఈ సౌకర్యాలను బద్వేల్ పురపాలక సంఘము ప్రజలు సద్వినియోగము చేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు మెడికల్ ఆఫీసర్ శరత్ చంద్ర , హెల్త్ సూపర్ వైజర్ శివరామిరెడ్డి. హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా అన్నదానం



**మే 17,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం, తిరుపతి సత్యనారాయణపురం జ్యోతుల మహోత్సవం సందర్భంగా శనివారం మధ్యాహ్నం కీర్తిశేషులు మాలే వెంకటరత్నం జ్ఞాపకార్థంగా అన్న వితరణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని వాళ్ళ కుమారులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు మాలే వెంకటరత్నం భార్య చౌడమ్మ, కుమారులు మాలే ప్రవీణ్ కుమార్, మాలే నాగేంద్ర కుమార్, మాలే యుగంధర్ ,మాలే రాంబాబు ,మాలే హరికృష్ణ ,మాలే మహేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొగట వీర క్షత్రియ తిరుపతి జిల్లా అధ్యక్షులు మంద పల్లి బాబు , గుడి కమిటీ సభ్యులు వెంకటకృష్ణ చంగల్ రాయులు సైతం పాల్గొన్నారు.

## పట్టిసీమ సుదర్శన కళ్యాణ వెంకటేశ్వరస్వామికి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆలయ అర్చకులు శంకరమంచి వెంకట్రామ శర్మ

**పోలవరం ప్రజా జ్యోతి యాంకర్ వాయిస్ మే 17** పట్టిసీమ సుదర్శన కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలవరం తాడిపూడి గూటాల ఎల్ ఎన్ డి పేట రేపల్లివాడ దొండపూడి తాళ్ళపూడి గోపాల పురం మండలాల నుండి మహిళా భక్తులు కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న గరుత్మంతుడు, ఆంజనేయుడు పంచముఖ ఆంజనేయుడు, శ్రీకృష్ణుడి విగ్రహాలకు గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవిష్ణు సహస్రనామార్చన, అష్టోత్తర పూజలు, తులసి దళార్చన కార్యక్రమాలు ఆలయ అర్చకులు శంకరమంచి వెంకట్రామ శర్మ ఆధ్వర్యంలో అర్చకలు పండితులు నిర్వహించారు. ఆలయ కమిటీ మహిళలు ఉదయం భక్తులకు పులిహోర, శెనగలు, పాయసం ప్రసాద వితరణ, కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు అన్న ప్రసాదాలు స్వీకరించారు. పోలవరం నాగరేశ్వరస్వామి, నూతనగూడెం శ్రీ దత్త వెంకటేశ్వరస్వామి, బోడిగూడెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో, పాతపోలవరం అలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో, గుంజవరం ఉమా సహిత బోగలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## ఎస్. కోట ఆర్టీసీ డిపో లో "స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వర్ణ ఆంధ్ర ( ఎస్ ఏ ఎస్ ఏ )" కార్యక్రమం



**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర** స్థానిక ఆర్టీసీ డిపో లో డిపో మేనేజర్ శ్రీ కె. రమేష్ గారి ఆధ్వర్యంలో "స్వచ్ఛఆంధ్ర మరియు స్వర్ణ ఆంధ్ర ( ఎస్ ఏ ఎస్ ఏ )" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రత్యేకంగా "కాన్సెప్ట్ ని అనుసరించి డిపో ఆవరణలోనూ మరియు గ్యారేజ్ లోనూ జె సి బి తో శుభ్రం చేసి గ్యారేజ్ లో చలివేంద్రం కూడా ఏర్పాటు చేయడమైనది. అంతే కాకుండా అటవీ శాఖ వారి సహకారం తో టేకు, నేరేడు మరియు మారేడు మొదలగు మొక్కలు షుమారు 40 మొక్కలను డిపో మరియు గ్యారేజ్ ఆవరణలో సిబ్బంది చే నాటించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిపో లో వున్న రెండు అసోసియేషన్ నాయకులు, ట్రాఫిక్, గ్యారేజ్, ఆఫీస్ మరియు సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో తల్లిదండ్రుల సమావేశం





**శృంగవరపుకోట, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో శనివారం ఉదయం 7.00 గంటలకు గత 17 రోజులుగా జరుగుచున్న వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఎమ్మెల్సీ మరియు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ ఇందుకూరి రఘురాజు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎస్. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా డి ఎస్ డి ఓ వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఇటువంటి అవుట్డోర్లో 7 షటిల్ కోర్టు వేసి, గత 18 సంవత్సరాలుగా ఇక్కడ బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారని , బ్యాడ్మింటన్ క్రీడ కు అన్ని విధాలుగా సహాయ సహకారములు అందిస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు గారికి ధన్యవాదాలు తెలియజేశారు. క్రీడల వలన రాష్ట్ర ప్రభుత్వం 3% శాతం క్రీడా కోట కల్పించిందని ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు ఈ క్రీడాకోట ఉపయోగపడుతుం దని అన్నారు. ఇందులో శిక్షణ పొందుతున్న క్రీడాకారులం దరూ ఆంధ్రప్రదేశ్ క్రీడ ప్రాధికార సంస్థ ఏర్పాటుచేసిన ఈ యాప్ లో ఆన్లైన్ చేసుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఇక్కడ 105 మంది క్రీడా చిన్నారులకు నా రోజులపాటు అందిస్తున్న చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు ఒక వ్యక్తి కాదని శక్తి అని ఈయన ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గా ఉద్యోగం చేస్తూ ఎంతోమంది రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసిన ఘనత శ్రీరాములు కే దక్కుతుందని, ఈయన ఎక్కడ వ్యాయామ ఉపాధ్యాయునిగా ఉద్యోగం చేస్తే క్రీడాకారులు కోకొల్లలుగా తయారవుతారని కొనియాడుతూ,ఈ శిక్షణ శిబిరానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి వికాసానికి ఆలోచన శక్తిని పెంపొందింప చేస్తాయని. క్రీడలు చదువులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం కాదని, పిల్లల్లో క్రీడలు మరింత ఉత్తేజాన్ని పురుకొల్పి మరింత ఉత్సాహంగా చదువుల్లో మంచి ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి క్రీడలు ఉపయోగపడతాయని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఎస్ కోటకు శ్రీరాములు ఒక వరమని ఆయన ఉన్నంతకాలం ఎస్ కోటలో క్రీడలు బాసిల్లుతాయని కొనియాడారు. ఈ శిక్షణా శిబిరానికి అన్ని విధాలుగా సహా య సహకారములు అందిస్తున్న దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఏ క్రీడలైనా రాణించాలి అంటే దాతలు సహాయ సహకారాలు ఉండాలి అలాంటి ఎస్ కోట కు రాజు క్రీడారాజు రఘురాజు ఉన్నంతకాలం ఇక్కడ క్రీడలు దశ దిశల వ్యాపిస్తాయని కొనియాడారు. ఇక్కడ క్రీడాకారులు సమయపాలన పాటించడంలో సహజం ఇస్తున్న తల్లిదండ్రులందరికి ధన్యవాదాలు. 17 రోజులుగా క్రీడాకారులను వారి సామర్థ్యానికి అనుగుణంగా 15 మంది కోచ్ లతో శిక్షణ అందిస్తున్నామని, ఈనెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు వారికి గేమ్ పై అవగాహన కల్పిస్తామని, 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు వారిని గ్రూపులుగా విభజించి టోర్నమెంట్ నిర్వహించి వారికి 31వ తేదీన బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వీరందరికీ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ద్వారా సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్.కిషోర్, తల్లిదండ్రులు, కోచ్ లు మహమ్మద్ ఖలీ ఉల్లా, భరణికాన హారిక, పి. మౌనిక ఇతర కోచ్ లు, 105 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# 85 డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో రూ.8.50 లక్షల జరిమానా..

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై విస్తృతమవుతున్న పోలీసు తనిఖీలు.


మద్యం సేవించి పట్టుబడితే రూ. 10వేలు జరిమానా లేదా జైలుశిక్ష విధిస్తున్న న్యాయ స్థానాలు. ఒక్క రోజునే డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో రూ.8.50 లక్షలు జరిమానాగా చెల్లించిన 85 మంది వాహనదారులు. మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబడిన వాహనదారులు ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానాను విజయనగరం అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి విధించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మే 17న తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో విజయనగరం ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, మద్యం సేవించి, వాహనాలు నడిపిన వారిపై 85 కేసులు నమోదు చేసి, విజయనగరం అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరుపర్చగా, మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి గారు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం 85 మందికి రూ.8.50 లక్షలను జరిమానగా విధించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. ఈ తరహా వాహనదారులను కట్టడి చేసేందుకు, ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీరోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో భాగంగా ప్రత్యేకంగా డ్రంకన్ డ్రైవ్ చేపట్టి, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతూ, మద్యం సేవించి, వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు



చేస్తున్నామన్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.


# క్వారీలను తాత్కాలికంగా నిలిపివేయాలి

## అనుమతులు లేని క్వారీలను గుర్తించి చర్యలు తీసుకోవాలి : డిఎస్పీ వివేకానంద





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** అనుమతులు లేకుండా క్వారీలు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిఎస్పీ వివేకానంద ఆదేశించారు. మెలియా పుట్టి లో క్వారీ లో ముగ్గురు మృతి చెందిన సంఘటన పై ఎస్పీ ఆదేశాలతో మండలంలో పలు గ్రామాల పరిధిలో జరుగుతున్న క్వారీలని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి మైనింగ్ , లీజ్ అనుమతులు లేని క్వారీలు నిర్వహిస్తున్న నిర్వాహకుల పై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. క్వారీ లలో నిపుణులు ,అనుమతులు పొందిన బ్లాస్టర్ ఉండాలని అలా కాకుండా సాధారణ కూలీ లతో బ్లాస్టింగ్ చేస్తే క్వారీ అనుమతులు రద్దు చేయడం తో పాటు నిర్వాహకు లపై ఎక్స్ ప్లోజివ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లీజులు,అనుమతులు పొందిన క్వారీలు ,అనుమతులు లేకుండా నడుపుతున్న క్వారీల వివరాలతో నివేదిక ఇవ్వాలని ఎస్. ఐ సత్యన్నారాయణ ను ఆదేశించారు. డిఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ , తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల మండలంలో ఇల్లయ్య గారి పేట ,కృష్ణా పురం తదితర గ్రామాల్లో ఉన్న క్వారీలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఉన్నత అధికారులు వచ్చి విచారణ చేపట్టే వరకు ఏ ఒక్కరూ క్వారీ లను నిర్వహించరాదని , అన్ని



క్వారీలు అధికారుల ఆదేశాలు వచ్చే వరకు తాత్కాలికంగా నిలిపివేయాలని క్వారీ యాజమాన్యం కు హెచ్చరికలు జారీ చేశారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమం




**బద్వేల్ మే 17 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ రోజు బద్వేల్ రెవెన్యూ అధికారి చంద్రమోహన్ ,బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి,పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి , డిపో మేనేజర్ నిరంజన్ ,సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ , మునిసిపల్ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని వేడి ప్రభావాలను తగ్గించడానికి, ప్రజలలో అవగాహన కొరకు మరియు పట్టణ స్థితిస్థాపకతను మెరుగుపరచడానికి దిగువ తెలిపిన అంశాలపై అవగాహన కల్పించారు. వేడి వలన కలిగే నష్టాల గురించి ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను రూపొందించడం బహిరంగ ప్రదేశాల్లో నీటి పంపిణీ కార్యక్రమాలు నీటి %ూవీ%లు ఏర్పాటు. పట్టణ అడవులు మరియు పచ్చని ప్రదేశాలు - చల్లని కాలిబాటలు రూఫ్ టాప్ గార్డెనింగ్ ద్వారా కూల్ రూఫ్లను ప్రోత్సహించడం షేడ్ నెట్స్ ట్రాఫిక్ జంక్షన్ల వద్ద ఏర్పాటు చేయడం బలహీనమైన వయస్సు సమూహాల కోసం ప్రత్యేక ప్రచారాలు చేయడం పునరుత్పాదక శక్తి మరియు హరిత భవనాలను ప్రోత్సహించడం జరిగిందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేసి బస్ స్టాండ్ పరిసరాల నందు శ్రమదానం చేశారు.

## ఆపరేషన్ సింధూర్ " విజయవంతం...




**శృంగవరపుకోట, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** శృంగవరపుకోట పట్టణం లో "ఆపరేషన్ సింధూర్ " విజయవంతం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపుతో భారత త్రివిధదళాలకు , ప్రధానమంత్రి మోడీ సంఘీభావంగా స్థానిక దేవిబొమ్మ కూడలి వద్ద ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి , ఎంపీపీ సండి సోమేశ్వరరావు , రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ , వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి , జనసేన నియోజకవర్గ అధ్యక్షులు వబ్బిన సత్యనారాయణ , మేజర్ పంచాయతి సర్పంచ్ గనివాడ సంతోషి కుమారి , నియోజకవర్గ కూటమి ముఖ్య నాయకులు , మండలం లో పలువురు సర్పంచ్లు , ఎంపీటీసీలు ,కార్యకర్తలు పాల్గొన్నారు

## అనంతగిరి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు..

**రోగులకు మందులు పంపిణీ.**



**అనంతగిరి మే. 17.ప్రజా జ్యోతి న్యూస్. .రిపోర్టర్.శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరి పెద్దూరు గ్రామంలో శనివారం నాడు అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని జ్ఞానేశ్వరిఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి. వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు ఎం.పీ.పీ శెట్టి నీలవేణి. జడ్పి.టి.సి గంగరాజు. అనంతగిరి సర్పంచ్. బర్రా సర్పంచ్ అప్పారావు. ఎం.పీ.డీ.వో కుమార్.ఇతర మండల శాఖ అధికారులు వైద్య సిబ్బంది ఏ.ఎన్.ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పాలకొల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి న్యూస్ (కొట్టి రామం)మే 17.** స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారా యణమూర్తి ప్రభుత్వ (అటానమస్) కళాశాల నందు శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ టి రాజేశ్వరి కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చెయ్యించారు. వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వడదెబ్బ నివారణ చర్యలు వంటి అంశాలపై విద్యార్థులకు, స్థానికులకు అవగాహన కల్పించారు. ఆన్లైన్ క్విజ్ ద్వారా వేసవి ఆరోగ్యంపై అవగాహన పెంచడం జరిగింది.చలివేంద్రం కార్యక్రమంలో భాగంగా వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టి. రాజ రాజేశ్వరీ, మాట్లాడుతూ, "స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వేసవి తీవ్రత దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేసవి జాగ్రత్తలపై తాము నిర్వహించిన ఆన్ లైన్ క్విజ్ కు మంచి స్పందన వచ్చిందన్నారు. విద్యార్థులు, స్థానికులు ఈ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని ప్రిన్సిపాల్ అన్నారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీ టి. కృష్ణ, ఐక్యుఏసి కోఆర్డినేటర్ శ్రీ కె.భద్రాచలం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం.రామకృష్ణ, డాక్టర్ వి. విజయలక్ష్మి , ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, యన్ యస్ యస్ వాలంటీర్స్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# పండుగ నిర్వాహణలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

**రూ. 25 వేలు విరాళం అందజేసిన సర్పంచ్ రేగిడి లక్ష్మీ ,గవర్రాజు దంపతులు**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు పైడితల్లి అమ్మవారి పండుగ నిర్వాహణకు జోరుగా కొనసాగుతున్న విరాళాల సేకరణ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులై తమ వంతు ఆర్థిక సహాయం అందించాలని మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ కోరారు. పొందూరు గ్రామంలోకి అమ్మవారిని గ్రామంలోకి తెచ్చిన నాటి నుండి పండుగ కమిటీ సభ్యులు విరాళాల సేకరణ కార్యక్రమంలో పూర్తిస్థాయిలో నిమగ్నమయ్యారు. మండల కేంద్రంలో నిత్యం పర్యటిస్తూ జోరుగా విరాళాలను సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా అమ్మవారి పండుగ నిర్వహణ కు మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ ,గవర్రాజు దంపతులు రూ. 25 వేలు విరాళంగా అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వీరితో పాటు పలువురు దాతలు తమ వంతు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామస్తులు ఎదురు చూస్తున్న పైడితల్లి అమ్మవారి పండుగ నిర్వహించేందుకు ఈ ఏడాది శ్రీకారం చుట్టడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. పంచాయతీ పరిధితో పాటు ఈ పండుగను నిర్వహిస్తున్న మిగతా గ్రామాల ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని కోరారు. పండుగ నిర్వహించే సమయంలో గ్రామంలో పారిశుద్ధ్యం సమస్యలు ,విద్యుత్ లైట్లు తదితర సమస్యలు తలెత్తకుండా పంచాయతీ తరపున అన్ని రకాల చర్యలు చేపట్టి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరికీ గుర్తుండి పోయేల నిర్వహించే అమ్మవారి పండుగలో ప్రతీ ఒక్కరూ తమవంతు భాగస్వామ్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , రాంబిల్లి నాగరాజు , అనకాపల్లి శ్రీనివాసరావు , కోరుకొండ విజయ్ కుమార్ ( రిటైర్డు ఉపాధ్యాయులు ) గాడు నాగరాజు , కాలెపు శ్రీనివాస రావు( కె .వీ.ఆర్ ) , ఆనెమ్ పాపారావు ,కాళేపు శ్రీనివాస రావు , గుంటుకు రాము , కోరుకొండ రాజశేఖర్, యర్రా సతీష్ , అనకాపల్లి గోవింద్ , మల్లిక భుజంగ రావు , గుడ్ల సాయి రాజు , గిడి జాల భాస్కర రావు , అనకాపల్లి చిన్న,కాకర్ల సాయి తదితర పండుగ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌ను సత్కరించిన నామా.శ్రీరాములు



**తాళ్లపూడి మండలం, మే17, ప్రజాజ్యోతిన్యూస్** రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ గా నియమితులైనకె.ఎస్.జవహహర్ తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు ఆవిర్భావం నుండి టిడిపిని అంటి పెట్టుకొని సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మాజీ జడ్పిటిసి సభ్యులు నామా శ్రీరాములు ను చైర్మన్ గా నియమితులైన సందర్భంలో జవహర్, నామా ఒకరినొకరు గౌరవించుకుంటూ సత్కరించుకున్నారు అనంతరంగ్రామంలోని యువ నాయకుడు నామా సురేంద్ర కుమార్ మరియు యువకులతో కాసేపు చర్చించారు ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను జవహర్ అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాననితెలిపారుఈకార్యక్రమంలో వేగి చిన్నా, ఆత్కూరిరాంబాబు, రాష్ట్ర తెలుగు యువతఉపాధ్యక్షులు కొత్తపల్లి ఆశిష్ లాల్, జిల్లా తెలుగు యువత నాయకులు సిద్ధన రాధాకృష్ణ, నామా సురేంద్రకుమార్, బోస్, లక్ష్మణ్ కుమార్, పృధ్వి, వీరవెంకటరావు,ప్రశాంత్, శ్రీధర్, విజయ్,నితీష్,సాయి, మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి డిఎల్పిఓ




**తాళ్లపూడిమండలం ,మే 17, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో డీఎల్పిఓ అమ్మాజీ శనివారం ఆకస్మిక పర్యటన చేశారు. తాళ్లపూడి స్పెషల్ అధికారిని అమ్మజీ గృహ నిర్మాణ లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలియజేస్తూ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు నిర్మాణాలు ప్రారంభం గానీ గృహాలను త్వరగతిన ప్రారంభించాలని కోరారు. ఆమెతోపాటు లబ్ధిదారులు మరియు అధికారులు ఉన్నారు

## జవహర్ మర్యాద పూర్వకంగా కలిసిన ముళ్ళపూడి కాశివిశ్వనాథం



**తాళ్లపూడి మండలం, మే 17, ప్రజాజ్యోతి న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు మంత్రి లోకేష్ ఆశీస్సులతో కొవ్వూరు నియోజకవర్గ మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్ కు ఏపీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినందున మార్యద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియ చేసిన తెలుగుదేశం నాయుకులు ధర్మవరం సొసైటీ అధ్యక్షలు ముళ్ళపూడి కాశీ విశ్వనాధం, కొవ్వూరుజడ్పీటీసీ బొంతా వెంకటలక్ష్మి, ధర్మవరం ఎంపీటీసీ కోమలి, చంద్రవరం, బండి అశోక్ బాబు, దొమ్మేరు పోసిబాబు, అనపర్తి సాగర్ తదితరులు పాల్గొన్నారు

## అనంతగిరిలో చలివేంద్రం ప్రారంభించిన జడ్పి.టి.సి గంగరాజు.



**అనంతగిరి. మే. 17.ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** స్వచ్ఛ ఆంధ్ర. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అనంతగిరి మండలం జెడ్.పి.టి.సి గంగరాజు చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పి.టిసి మాట్లాడుతూ యువతి. యువకులు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవిలో ఇటువంటి కార్యక్రమాలు అధికారులు చేపట్టడం చాలా సంతోషమని అన్నారు అనంతరం. అనంతగిరి పరిసర ప్రాంతాలలో ప్రజాప్రతినిధు లు.అధికారులు మొక్కలు నాటారు. అంతకుముందు స్వచ్ఛ ఆంధ్ర. స్వర్ణాంధ్ర. ప్రతిజ్ఞ చేశారు. ఎం.పీ.డీ.వో కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీ కేంద్రాలలో కార్యక్రమాలు జరిగాయని. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర.స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని. అన్నార ఈ కార్యక్రమానికి అనంతగిరి సర్పంచ్ రూతు. బర్రా సర్పంచ్ అప్పారావు. ఎండి.ఓ కుమార్. పంచాయతీ కార్యదర్శి మౌలాలి. ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా పోలీస్...

**పరిసరాలను పరిశుభ్రం చేసిన జిల్లా ఎస్పీ...**



**బాపట్ల మే 17 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** భావితరాల ఆరోగ్యకరమైన వాతావరణం లక్ష్యంగా బాపట్ల జిల్లా పోలీసులు శనివారం రోజున స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లు, కార్యాలయాలలో ఏకకాలంలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమంలో స్వయంగా ఎస్పీ పాల్గొని, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి చెత్త, వ్యర్థాలను తొలగించారు. గుణపం, పారలు, చీపురులు పట్టుకుని పిచ్చిమొక్కలను తీసివేశారు, చెట్లకు నీరు పోశారు. స్వచ్ఛత పై స్పష్టం ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించబడుతుందని తెలిపారు. స్వచ్ఛత కేవలం శుభ్రతకే పరిమితం కాకుండా అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని, పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతనూ అందిస్తాయని పేర్కొన్నారు

**వేసవి సూచనలు**

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, టెర్రస్‌లపై ఆకర్షణీయమైన, ఆరోగ్యకరమైన మొక్కలను పెంచాలని, పక్షుల దాహాన్ని తీర్చేందుకు గోడలపై మరియు టెర్రస్‌లపై చిన్న మట్టి పాత్రల్లో నీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. భూమిపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, వర్షాల ప్రవృత్తిని మెరుగుపరచడానికి చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

**సమాజానికి పిలుపు**

ఇప్పుడు మనం నాటే చెట్లు భావితరాల ఆరోగ్యకరమైన జీవన వాతావరణానికి ఆధారంగా నిలుస్తాయి. అందరూ పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించి, సమాజాభివృద్ధిలో భాగస్వాములవ్వాలి అని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, ఎఆర్ డీఎస్పీ పి. విజయసారది, ఎస్బి ఇన్‌స్పెక్టర్,నారాయణ,ఆర్.ఐ మౌలుద్దీన్, తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేగాపుణ్యగిరి కి తప్పని డోలిమోత..

**ప్రభుత్వం ఏం చేస్తుంది..**

**ఇదేనా మంచి ప్రభుత్వం అంటేనే..**





**శృంగవరపుకోట, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** ఎస్ కోట మండలం పంచాయతీ శివారు గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక రోగులను గర్భవతులను బిక్కుబిక్కుమంటూ డోలు కట్టే బంధువుల ద్వారా ఎస్ కోట ప్రభుత్వం ఏరియా హాస్పిటల్ కి తరలించే సంఘటనలో మార్గం మధ్యలో మరణించి డెలివరీ అయిన సందర్భాలు ఎక్కువే. శనివారం కూడా రేగపూడి నుండి పంగి లింగమయ్యమ్మ 55 సంవత్సరాలు మెసేజ్ జ్వరంతో బాధపడుతుండగా భార్య ఉత్తరాన, పంగా నర్సింగరావు, పంగి రాజు సహకారంతో డోలు కట్టి మోసుకొనిపోతుండగా ఎస్.కోట నియోజకవర్గ జనసేన నాయకులు బొబ్బిన సన్యాసినాయుడికి ఫోన్ చేయగా ఆయన 108 అంబులెన్స్ కి ఫోన్ చేసి కొండ దిగిన ఉన్న ఎస్ కోట ప్రభుత్వం డిగ్రీ కాలేజ్ వరకు రప్పించి సదరు స్వర పీడిత రోగిని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎడ్మిట్ చేసి మెరుగైన వైద్యం అందించాలని జనసేన నేత సన్యాసినాయుడు ఆసుపత్రి వైద్యులకు సూచించారు. 70 ఏళ్లుగా రోడ్డు సదుపాయం లేని సదురు గ్రామానికి రోడ్డు నిమిత్తం 4 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిన అధికారులు, ఇంజనీర్లు, 40 లక్షలైనా రోడ్ పనులు చేయకపోవడంతో డోలి మోతలు తప్పడం లేదని ఆందోళన చెంది పలుమార్లు అధికారులకు ఒత్తిడి తెస్తామన్నారు. జూన్ లోగా అధికార యంత్రం రోడ్డు పనులు వేగవంతం చేయించి పూర్తిచేయాలని లేనిచో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఫిర్యాదు చేస్తామని సన్యాసినాయుడు అధికారి యంత్రంగానికి హెచ్చరించారు...

## ఎస్. కోట ఆర్టీసీ డిపో లో "స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వర్ణ ఆంధ్ర ( ఎస్ ఎ ఎస్ ఎ )" కార్యక్రమం..



**శృంగవరపుకోట, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** స్థానిక ఆర్టీసీ డిపో లో డిపో మేనేజర్ కె. రమేష్ ఆధ్వర్యంలో "స్వచ్ఛఆంధ్ర మరియు స్వర్ణ ఆంధ్ర ( ఎస్ ఏ ఎస్ ఏ )" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రత్యేకంగా "బీట్ ది హీట్" కాన్సెప్ట్ ని అనుసరించి డిపో ఆవరణలోనూ మరియు గ్యారేజ్ లోనూ జేసీబీ తో శుభ్రం చేసి గ్యారేజ్ లో చలివేంద్రం కూడా ఏర్పాటు చేయడమైనది. అంతే కాకుండా అటవీ శాఖ వారి సహకారం తో టేకు, నేరేడు మరియు మారేడు మొదలగు మొక్కలు షుమారు 40 మొక్కలను డిపో మరియు గ్యారేజ్ ఆవరణలో సిబ్బంది చే నాటించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిపో లో వున్న రెండు అసోసియేషన్ నాయకులు, ట్రాఫిక్, గ్యారేజ్, ఆఫీస్ మరియు సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## అట్రాసిటీ పిర్యాదు పై డిఎస్పీ విచారణ




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** మండలం బాణం గ్రామానికి చెందిన సూర సూరిబాబు పిర్యాదు మేరకు శ్రీకాకుళం డిఎస్పీ వివేకానంద శనివారం తం డ్యాం పంచాయతీ మూడు మర్రి చెట్లు వద్ద విచారణ జరిపారు. తనను కులం పేరుతో దూషించి దాడిచేసినట్లు బాణం గ్రామానికి చెందిన పి రవి బాబు , మూడు మర్రి చెట్ల వద్ద త్రినాథ స్వామి ఆలయ నిర్వాహకులు జ్యోతి స్వామి పై పొందూరు పోలీస్ స్టేషన్లో సూరిబాబు పిర్యాదు చేశారు. ఘటన జరిగిన మూడు మర్రి చెట్లు వద్ద ఘటన పై పలువురిని డిఎస్పీ విచారించారు. డిఎస్పీ తో పాటు స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ ఉన్నారు.

## మోడల్ డీఎస్సీను అనంత జిల్లా అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి మంత్రి నారా లోకేష్

**ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ డీఎస్సీ పరీక్షలను అభినందించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**




గుంతకల్లు మే 17 (ప్రజా జ్యోతి): స్థానిక గుత్తి పట్టణం నందు మాసినేని స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్ వేదిక నందు ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర రమేష్, కార్యదర్శి రాయల్ రంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వ కంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ నెల 24వ తేదీన అనంతపురం మరియు గుంతకల్లు నందు నిర్వహించు మోడల్ డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు మంత్రి కి తెలపడం జరిగింది. అలాగే ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సేవలను అభినందిస్తూ నిరుద్యోగులకు వరం లాంటి మెగా డీఎస్సీ ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం చేయడమే కాకుండా కార్యాచరణ చేపట్టి 16,347 పోస్టులకు భర్తీ చేయడంలో సఫలీకృతుడయ్యాడు. కరువు జిల్లా అయిన అనంతపురం నందు ఈ మోడల్ డీఎస్సీని నిర్వహించడం శుభ పరిణామం అని మొదటిసారి డీఎస్సీ రాస్తున్న అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకుల్ని ప్రత్యేకంగా కొనియాడడం జరిగింది.

# పత్తికొండ ప్రజలకు న్యాయం జరగాలి

**పత్తికొండ నియోజకవర్గంలో శూన్య పాలన**
**పత్తికొండ అభివృద్ధి కోసం మా పోరాటం ఆగదు - ఇది ప్రజల గొంతు,ప్రజల ఆశయం**
**రాయలసీమ ప్రాంతాభివృద్ధిపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది**
**అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ, పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్**

**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ ప్రజలకు న్యాయం జరగాలని అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ, పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ, పత్తికొండ నియోజకవర్గ, కర్నూలు జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు ఇప్పటకనిపించట్లేదన్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతం తీవ్రంగా నిర్లక్ష్యానికి గురైంది. మౌలిక వసతులు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కనకదిన్నే టమోటా ఫ్యాక్టరీ శిలాఫలకమే మిగిలింది అన్నట్టు టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ భూమిపూజ జరిగినప్పటికీ, ఒక్క ఇటుక కూడా వేయని స్థితి ప్రజల విశ్వాసాన్ని చెరిగేలా చేసింది. రోడ్ల విస్తరణ అనేది పాత కథే, కొత్త చూపులే విధంగా అయింది. రోడ్లు చెదిరిపోయి రవాణా సమస్యలు, చెరువులలో నీరు లేక



సాగునీటి కొరత, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరత, విద్యా, పరిశ్రమల అభివృద్ధి అనేది ఊహాగానాలే యువతకు ఉపాధి అవకాశాల లోపం ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు. ఈ నేపథ్యంలో “సూపర్ సిక్స్” అభివృద్ధి పథకాలను తక్షణం అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.పత్తికొండ ప్రజల ప్రాథమిక అవసరాలు అయిన టమోటా ఫ్యాక్టరీ, %శ్రీ%సాగునీటి పథకాలు, రవాణా వసతులు,పాలిటెక్నిక్ కాలేజ్, బాలికల వసతి గృహం,ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలు మరియు వృత్తి విద్యా కేంద్రాలు, కోర్సులు తక్షణమే ప్రారంభించాలి.ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణతో ముందుకు ముందుకురావాలన్నారు. ప్రభుత్వాలు మారినా పరిస్థితులు మారలేదన్న స్పష్టమైన భావన ప్రజల్లో నెలకొంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి గతంలో రాయలసీమకు హామీ ఇచ్చిన స్టీల్ ప్లాంట్, హైకోర్టు, ఎయిర్పోర్ట్ అభివృద్ధి వంటి విషయాలు ఇప్పటికీ అమలు కావడం లేదు.కర్నూలు, గుంతకల్లు,నంద్యాల నియోజకవర్గాల్లోని నిరుద్యోగ యువత భవిష్యత్తుపై అయోమయంలో ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలుస్తుంది. న్యాయంగా, శాంతియుతంగా ఉద్యమం చేస్తూ, ప్రజల హక్కుల కోసం పోరాడుతుంది అని తెలియజేశారు.

## ఆపరేషన్ సిందూర్..
## సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ

ఉగ్రవాదంపై పోరాడుతున్న ఏకైక నాయకుడు మోదీ
తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



**నందిగామ, మే 17 - ప్రజాజ్యోతి** దేశ భద్రతకు ఆటంకం కలిగిస్తే.. ఎదురుదాడి చాలా తీవ్రంగా ఉంటుందని, ఇటీవల మన వాళ్లను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్న ఘటనలో పాకిస్థాన్‌కు జవాబు దీటుగా ఇచ్చామని తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఉద్ఘాటించారు. శనివారం నాడు ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో కూటమి నేతలతో కలిసి తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హాట్సాఫ్ అంటూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీనాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోదన్నారు. ఉగ్రవాదులు ప్రపంచంలో ఏ మూల దాక్కున్నా వారిని తుదముట్టించాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే బోర్డర్‌లో దేశాన్ని కాపాడుతున్న సైనికుల వల్లే అది సాధ్యమవుతోందని తెలిపారు. మన పౌరులపై దాడులు చేస్తే.. వారి స్థావరాలను ధ్వంసం చేశాంమన్నారు. సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశప్రజలకు రక్షణ వలయంగా నిలబడుతున్న సైనికులకు సంఘీభావంగా ఈ తిరంగా యాత్ర చేపట్టామన్నారు.

## ఉచిత హెూమియోపతి మందులు పంపిణీ



**చందర్లపాడు, మే 17 - ప్రజాజ్యోతి** డాక్టర్ ప్రసాద్ సౌజన్యంతో వడదెబ్బ నివారణకు ఉచిత హెూమియోపతి మందులు అందజేశారు.మాజీ జడ్పీటీసీ వాసిరెడ్డి ప్రసాద్ కోనాయపాలెం గ్రామ ప్రజలకు శనివారం హెూమియోపతి మందులు మొదట డోస్ వేసి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని 700 మందికి హెూమియోపతి మందులు పంపిణీ చేసేమన్నారు.సేవకు మారుపేరే డాక్టర్ కాపా బాను ప్రసాద్ అని అన్నారు.ప్రతి ఏడాది ప్రజల ఆరోగ్య రీత్యా వేసవికాలం ఎండలను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా వడదెబ్బ నివారణకు హెూమియోపతి మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం నిజంగా అభినందినీయమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో
## నిందితుడి ని అరెస్ట్ చేసిన పోలీసులు



**నందిగామ, మే 17 - ప్రజాజ్యోతి** నందిగామ పట్టణంలో ఈనెల 1 తేదీన ఒక మహిళను కిరాతకంగా 22 కత్తిపోట్లు పొడిచి హత్య చేసి పరారైన నేరస్తుడిని పట్టుకున్నట్లు , ఏసిపి. తిలక్ నిందితుడిని శుక్రవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. కెవిఆర్. కళాశాల పక్కన నివసించే మల్లెల దుర్గా ప్రవంతి అనే మహిళతో అచ్చి నరసింహారావు అలియాస్(అచ్చి పెద్దబాబు) గత కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆమె పై అనుమానం, ఆర్థిక లావాదేవీలు కారణంగా ఇద్దరి మధ్య ఘర్షణలు తలెత్తడంతో 22 కత్తిపోట్లు పొడిచి హత్య చేసి పరారైనట్లు ఏసిపి. తిలక్ వెల్లడించారు.నిందితుడు అచ్చి నరసింహారావు అలియాస్(అచ్చి పెద్దబాబు) ను చాకచక్యంగా వ్యవహరించి చందాపురం బైపాస్ వద్ద పట్టుకున్నట్లు, నిందితుడు వద్ద నుండి కత్తిని, సెల్ ఫోను, కారును సిజ్ చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఏసిపి. తిలక్ వెల్లడించారు. ఈ కేసును చేదించిన సీఐ .నాయుడు ను, ఎస్సై అభిమన్యు కానిస్టేబుల్ సంతోష్ మరియు ఇతర పోలీసు సిబ్బందికి రివార్డులు అందించారు.

## రైల్వే వంతెన కింద నీటిని తొలగించండి

పట్టించుకోని అధికారులు..
ఇబ్బందులు పడుతున్న వాహనదారులు.



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల పరిధిలోని తుగ్గలి రైల్వే వంతెన క్రింద వర్షం నీరు భారీగా చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని వాహనదారులు మరియు ప్రజలు విలేకరులకు తెలిపారు. అంతేకాకుండా వాహనదారులు అదుపుతప్పే ప్రమాదం ఉందని వారు తెలియజేసారు , రైల్వే అధికారులు స్పందించి బ్రిడ్జి క్రింద నీరు చేరకుండా చూడాలని వాహనదారులు మరియు ప్రజలు కోరుతున్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర...
## పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన...



**బాపట్ల మే 17 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వడదెబ్బ నివారణకు ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలి - బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పచ్చదనం పరిసరాల పరిశుభ్రతను జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని, ఇళ్ల పరిసరాల్లో మొక్కలు పెంచడం ద్వారా వాతావరణ ఉష్ణోగ్రతలను తగ్గించేందుకు కృషి చేయాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు. బీట్ ది హీట్ నినాదం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని బీట్ ది హీట్ నినాదంతో శనివారం బాపట్ల పట్టణం 9వ వార్డు చిల్లర గొల్లపాలెం, మూర్తి రక్షణ నగరంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మొక్కలు నాటారు ఎమ్మెల్యే మాట్లాడుతూ, మే నెలలో వేడిని తగ్గించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని,స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర దివాస్ సందర్భంగా పర్యావరణ స్థిరత్వం, సమాజ వాతావరణ స్థితిస్థాపన కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు

**ఉష్ణోగ్రతల ప్రభావం తగ్గించాలి**

వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం మే నెలలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. వృద్ధులు, పిల్లలు, కార్మికులు వడదెబ్బకు గురికాకుండా ఆయా సంస్థల వారికి ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఉపాధి హామీ పనులు పని ప్రదేశాలు, ఇండ్ల కాలనీలలో చలి వేంద్రాలు, షెడ్ నెట్లు ఏర్పాటు చేయాలని డ్వామా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తక్కువ ఆదాయ గృహాల పైకప్పులపై సోలార్ రిఫ్లెక్టివ్ వైట్ పెయింట్లు వేయడం ద్వారా ఇండోర్ ఉష్ణోగ్రతలను తగ్గించవచ్చని సూచించారు. భౌగోళిక మార్పుల కారణంగా వాతావరణ ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయి. అందరూ వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి ఇంట్లో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త శివన్నారాయణ డీ.ఆర్.ఓ గంగాధర్ గౌడ్ ఆర్.డి.ఓ గ్లోరియా మండల స్పెషల్ ఆఫీసర్ శివ లీల, తాసిల్దార్ సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ధారా అశోక్, ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్ కొల్లూరి వెంకట్రావు, మునిసిపాలిటీ సిబ్బంది, వార్డు ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జలమే జీవకోటికి ప్రాణాధారం: సీఐ శ్రీనివాసరావు

స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
పాలకొల్లులో నీరు - మీరు అంశంపై అవగాహన



**పాలకొల్లు, మే 17, ప్రజాజ్యోతి, న్యూస్( జిల్లా స్టాఫ్ రిపోర్టర్):** జలమే జీవకోటికి ప్రాణాధారమని ఎక్సైజ్ పాలకొల్లు సిఐ మద్దాల శ్రీనివాస రావు అన్నారు. పాలకొల్లు ఎక్సైజ్ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా శనివారం నీరు - మీరు అంశం పై ఆయన సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టాలన్నారు. భవిష్యత్ తరాలకు తాగు, సాగునీరు అందించాలంటే నీటి వృధా ను అరికట్టాలని సూచించారు. ఇప్పటికే భూగర్భ జలాలు తగ్గిపోతున్న తరుణంలో నీటిని భూములోకి ఇంకే విధంగా ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నీటి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేలా నీరు - మీరు కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అయినప్పుడే మేలు జరుగుతుందని వివరించారు. ఎక్సైజ్ సిబ్బందితో కలసి ఆయన ప్రకార్డులను చేత పట్టుకుని ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు, కానిస్టేబుళ్లు, ప్రజలు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె గోడ పత్రాలు విడుదల చేసిన ఏఐకేఎంఎస్




**గుంతకల్లు మే 17 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో శనివారం కసాపురం గ్రామంలో ఈనెల 20వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని సమ్మె గోడ పత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామాంజనే యులు మాట్లాడుతూ కార్మిక చట్టాల సవరణ వ్యతిరేకంగా రైతాంగ సమస్యల పై కేంద్ర ప్రభుత్వం గతంలో నల్ల చట్టాల రద్దు చేస్తామని చెప్పి ఇంతవరకు చేయకపోవడం,మార్కెట్ వ్యవస్థను ప్రైవేటీకరించడం,గిట్టుబాటు ధర కల్పించకపోవడం స్మార్ట్ మీటర్లు బిగించడం కార్మికులు కు కనీస వేతన చట్టం అమలు చేసి 26,000 ఇవ్వాలని, కార్పొరేట్ వ్యవస్థ కనుకూలంగా కార్మిక చట్టాల సవరణ చేసింది, కావున కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. కావున ఈ సమ్మెలో రైతులు,కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం కసాపురం కమిటీ సభ్యుడు జక్కన్న, సభ్యులు మదిలేటమ్మ, సువర్ణ,శ్రీరాములు, రాముడు,సుశీల,నల్లన్న, హనుమక్క,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్లు ధరిద్దాం ప్రాణాలు కాపాడుకుందాం
## అర్బన్ సీఐ రాజగోపాల్



**బద్వేల్ మే 17 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పట్టణ మరియు పరిసర ప్రాంత ద్విచక్ర వాహన దారులందరికి తెలియజేయడమేమనగా ద్విచక్ర వాహనదారులు యాక్సిడెంట్ కు గురి అయినప్పుడు వారు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని కావున ప్రజలందరికీ తెలియజేయడం ఏమనగా మీరు మీ ప్రాణాలను కాపాడుకొనుటకు కచ్చితంగా హెల్మెట్స్ ను ధరించాలని అర్బన్ సీఐ రాజగోపాల్ తెలిపారు. ఎవరైనా హెల్మెట్ ధరించకున్న ద్విచక్ర వాహనం నడిపిన ఎడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మరియు రెండవసారి హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపి పట్టుబడితే సదరు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలందరికీ తెలియజేయడమేమనగా ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్స్ ధరించాలని పోలీసు వారు కోరుచున్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**బద్వేల్ మే 17 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నికల ముందు ప్రతి గ్రామంలో స్మశానాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఇవాళ మైదుకూరు నియోజకవర్గం నందు పలు గ్రామాల స్మశాన వాటికలకు భూమి పూజ చేయాలని సంకల్పించి, భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా నియోజకవర్గ అభివృద్ధి కొరకు అలుపెరుగని శ్రామికుడిలా పయనిస్తూ భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అందులో భాగంగా చాపాడు మండలం అన్నవరం, బద్రిపల్లె, దువ్వూరు మండలం బుక్కాయపల్లె, ఖాజిపేట మండలం ఏటూరు మైదుకూరు మండలం దాంఖానపల్లె గ్రామాల నందు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. స్మశానాల అభివృద్ధికి 5 కోట్ల నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద తొలి దశలో 25 గ్రామాల్లో స్మశాన వాటికలను ఒక్కో స్మశాన వాటిక కు 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు తలెత్తనివ్వం

**పెనుమదం రైతు సేవ కేంద్రం, రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జేసీ**



**పాలకొల్లు, మే -17, ప్రజాజ్యోతి న్యూస్ (జిల్లా స్టాఫ్ రిపోర్టర్):** ధాన్యం కొనుగోలులో రైతులకు దూర సంచులు రవాణా వాహనాలు హమాలీలకు సంబంధించి ఏ ఇబ్బంది తలెత్తనివ్వమని జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) ఈ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పెనుమదంలో రైతు సేవా కేంద్రం, అప్పన్నచెరువులో కుమార్ రైస్ ఇండస్ట్రీస్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు వివరాలకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా ధాన్యము కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు అవసరమైన గన్ని బ్యాగులు, రవాణా వాహనాలు, హమాలీలు, ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పోడూరు తహసీల్దార్ సయ్యద్ మౌలాన ఫాజిల్, అగ్రికల్చరల్ ఏవో సత్యనారాయణ, సి ఎస్ డి టి. నాగదేవి, వీఆర్వోలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పె న్మేత్స రామభద్ర రాజు, నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు, పెనుమదం టిడిపి అధ్యక్షులు కడలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**వేమూరులో ఘనంగా నిర్వహణ...**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి...**



**బాపట్ల మే 17 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వేమూరులో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో రాష్ట్ర సమాచార శాఖ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు , ఈ సందర్భంగా పరిశుభ్రతను కాపాడుకుంటే ఆరోగ్యాన్ని సంరక్షించవచ్చని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు తొలుత వేమూరులోని నందమూరి బసవ తారక రామా బస్ షెల్టర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆపరేషన్ సింధూర్ తిరంగా యాత్ర ర్యాలీ బస్ షెల్టర్ నుండి రైల్వే గేట్ సెంటర్ వరకు నిర్వహించారు. రైల్వే గేట్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించి చలివేంద్రాన్ని ప్రారంభించారు అక్కడ నుండి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో జిల్లా ఇన్చార్జి మంత్రి, వేమూరు శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, బావుడా చైర్మన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రోడ్లను శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొని , రైతులకు వ్యవసాయ యంత్రాలు అందజేశారు, పర్యావరణ పరిరక్షణకు చెట్లను నాటారు. డ్వాక్రా మహిళలు, సచివాలయ సిబ్బందితో కలిసి మానవహారంలో పాల్గొన్నారు మంత్రి పార్థసారథి మాట్లాడుతూ, ఆపరేషన్ సింధూర్ విజయాన్ని ర్యాలీ రూపంలో జరుపుకోవడం గర్వకారణమని చెప్పారు. ఉగ్రవాద చర్యలను భారత సైన్యం ధైర్యంగా ఎదుర్కొన్న తీరును ప్రశంసించారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచడం ప్రభుత్వ బాధ్యతగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులకు నివాళులర్పించారు. ఆధునిక సాంకేతికతతో ఉగ్రవాదులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో మన సైన్యం ప్రావీణ్యం కనబరిచిందని పేర్కొన్నారు. మహిళలు తమ ఇంట్లో చెత్తను మూడు విభాగాలుగా తడి, పొడి, చెత్తను విభజించాలని సూచించారు. ఈ ప్రక్రియ వల్ల చెత్త నుండి గ్రీన్ ఎనర్జీ, బయో గ్యాస్, ఎరువులు వంటి ఉపయుక్త పదార్థాలు ఉత్పత్తి చేయవచ్చని కలెక్టర్ చెప్పారు.

వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూరిలో పాల్గొని వీరమరణం పొందిన జవానులకు నివాళులర్పిస్తూ, వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేసిన మంత్రి కొలుసు పార్థసారథి గర్వంగా పేర్కొన్నారు. "పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో భారత త్రివిధ దళాలు ఎంతో చాకచక్యంగా వ్యవహరించాయి" అని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల ప్రకారం, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని పార్థసారథి పిలుపునిచ్చారు. పరిశుభ్రత కాపాడుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలోనే రైతులకు మేలు

**కాలువల అత్యవసర పనులకు రూ.344 కోట్లు మంజూరు**

**రూ. 3.34 కోట్ల పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

**పనులకు భూమి పూజ చేసిన మంత్రి రామానాయుడు**





**పాలకొల్లు, మే -17, ప్రజాజ్యోతి, న్యూస్ ( స్టాఫ్ రిపోర్టర్):** ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రైతులకు మేలు జరుగుతుందని, ఆ దిశగా ఆయన పాలన అందిస్తారని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు రూరల్ గ్రామం పెద్దగరువు, పూలపల్లి, ఆగర్రు, పాలకొల్లు పట్టణ పరిధిలో 18, 23 వార్డుల్లో రూ. 3.34 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి భూమి పూజ, శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో పంట కాలువలు, మురుగు డ్రైన్ల నిర్వహణ, మరమ్మతు పనులకు రూ.344 కోట్ల చంద్రబాబు మంజూరు చేశారని ఆయన స్పష్టం చేశారు. గత టిడిపి ప్రభుత్వంలోను, నేడు కూటమి ప్రభుత్వంలోనూ రైతులకు పక్షపాతిగా చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. పంట కాలువలు, మురుగు డ్రైన్ల అత్యవసర పనులను ఈ మే నెలాఖరు నాటికి పూర్తిచేసేలా ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు.రూ.10 లక్షలు లోపు పనులను సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో, 10 లక్షలు దాటితే ఏడు రోజుల్లోపు షార్ట్ టెండర్లు పిలవాలని ఆదేశించామని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, గత జూన్ నెలలో 90 కోట్లతోనూ, సెప్టెంబర్ లో అత్యవసర పనులుగా 326 కోట్లతో పనులు జరిగాయి అన్నారు . రైతులకు మేలు చేసే కాలువల మట్టి త్రవ్వకం , తూడు గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టామన్నారు.కాలువల వెంబడి గ్రావెల్ రహదారులు, కాంక్రీట్ గోడ నిర్మాణాలు వంటివి పెద్ద ఎత్తున చేపట్టినట్లు చెప్పారు.గత ప్రభుత్వ పాలనలో, అత్యవసర మెయింటినెన్స్ పనులకు అర్ధ రూపాయి ఖర్చు గాని, అరబస్త సిమెంట్ గాని, తట్ట మట్టి పని గానీ నోచుకోలేదన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు రైతులు మహిళలు మంత్రి రామానాయుడుకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, కోడి విజయభాస్కర్, పాములు రజని కుమార్, దొడ్డ శ్రీనివాస్, అంబటి శేషగిరి, కానూరు జానకి రామారావు, భూపతిచిన్న పెద్ది రాజు, భూపతి సువరణ రాజు వెగేసిన శ్రీహరిరాజు, గుబ్బల హరిప్రసాద్, పాలపర్తి చాంద్ రాజు, గాది రాజు అర్జున్ రాజు, అల్లూరి సత్యనారాయణ రాజు, సాగి మురళీకృష్ణ, పంచగళ్ల సైమన్,రాష్ట్ర టిడిపి కార్యదర్శి పిచ్చేట్టి బాబు పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి పొట్నూరు శ్రీనివాస్, ఉన్నమట్ల కపర్తి, పసుపులేటి రాజేష్ కన్నా మల్లుల వెంకట్,పసుపులేటి జేమ్స్, చీరా శివన్నారాయణ, కరీంనగర్ మాతా రతన్రాజు, కోడి విజయభాస్కర్, ఎర్ర బాబి, ఇంటి ధర్మ, ఉందుర్తి నాగచంద్, తమిరి వెంకటేశ్వరరావు, అన్న బత్తుల దుర్గారావు, మహమ్మద్ రఫ్, బాలి వెంకటేశ్వరరావు, దొడ్డ జనార్ధన్, మురాల విజయలక్ష్మి, సాధికార మిత్ర సభ్యులు పాల్గొన్నారు

## రాష్ట్రంలోనే అత్యంత పరిశుభ్ర గ్రామంగా పత్తికొండను తీర్చిదిద్దాలని లక్ష్యంతో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమం

**పత్తికొండ ఎమ్మెల్యే కే.యి శ్యామ్ కుమార్**




**ప్రజా జ్యోతి పత్తికొండ** పరిసరాలను పరిశుభ్రం చేసి ఆరోగ్యకరమైన గ్రామాలుగా తీర్చిదిద్దుదామని పత్తికొండ ఎమ్మెల్యే కే.యి శ్యామ్ కుమార్ అన్నారు.శనివారం పత్తికొండలో 11వ వార్డులో 'స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్' అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలని,రాష్ట్రంలోనే అత్యంత పరిశుభ్ర గ్రామంగా పత్తికొండను తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతినెల మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పత్తికొండ శాసనసభ్యులు కే.యి శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మ దీపిక,ఈవో నరసింహులు, గ్రామపంచాయతీ సిబ్బంది,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీ పేరంటాల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి దేవినేని ఉమా

**ఘనంగా ముగిసిన పశు బల ప్రదర్శన (బండ లాగుడు) పోటీలు**




**నందిగామ, మే 17 - ప్రజాజ్యోతి** నందిగామ మండల పరిధిలోనే లింగాలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి తిరుణాల మహోత్సవాలు గత ఐదు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారిని అలంకార ప్రాయంగా దర్శనం అందిస్తున్నారు.కాగా, శనివారం రాత్రి తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు స్థానిక నేతలతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్, ఆలయ అధికారులు దేవినేని ఉమాను శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి తిరునాళ్ల పురస్కరించుకొని గ్రామంలోని జిల్లా పరిషత్ ఆవరణలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో పశు ప్రదర్శన బండ లాగుడు పోటీలు గత ఐదు రోజులుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవినేని ఉమా పాల్గొని విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

## నందిగామ సబ్ జైల్ లో తనిఖీ





**నందిగామ, మే 17 - ప్రజాజ్యోతి** నందిగామ పట్టణంలో కృష్ణాజిల్లా న్యాయ సేవధికారి సంస్థ ఆధ్వర్యంలో డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య , మరియు నందిగామ సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ జడ్జి సత్య లక్ష్మి ప్రసన్న శనివారం నందిగామ సబ్ జైల్ విజిట్ చేసినారు ఖైదీల వివరాలు, వారి యోగ క్షేమాలు తెలుసుకొని ఖైదీలకు వారి హక్కుల గురించి తెలియజేసినారు. చట్టాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణి బాబు లైబ్రరీ సెక్రెటరీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ షేక్ ఆజాద్ సబ్ జైలు సూపర్నెంట్ పాల్గొన్నారు.

## గొంటువారిపల్లె లో పోలేరమ్మతల్లి ఆలయశిఖర కలశ మహోత్సవం



**బద్వేల్ మే 17 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం లోని కాశినాయన మండలం గొంటువారిపల్లె గ్రామములో పోలేరమ్మతల్లి ఆలయ శిఖర కలశ మహోత్సవం శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించారు.చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో పోలేరమ్మ తల్లిని దర్శించుకుని కాయ,కర్పూరాలు సమర్పించి అమ్మవారి దీవెనలు పొందారు.మధ్యాహ్నం,రాత్రికి మహోత్సవానికి వచ్చిన ప్రజలకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.సాయంత్రం బండలాగుడు పోటీలు నిర్వహించారు.పోటీలు చూడ్డానికి పెద్దఎత్తున చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అక్కడికి చేరుకున్నారు. ఐదు జతల బండలాగుడు ఎద్దులు పోటీకి వచ్చాయి.పోటీ మొదలగు సమయంలో ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో కమిటీ సభ్యులు పోటీని ఆపివేశారు.పెద్ద సంఖ్యలో చూడ్డానికి వచ్చిన చుట్టుపక్క గ్రామాల ప్రజలు నిస్పహాయంగా వెనుదిరిగారు.మహోత్సవం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండల ఎస్.ఐ యోగేంద్ర ఆదేశాలతో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.రాత్రి సత్య హరిచంద్ర నాటక కార్యక్రమము నిర్వహించారు.

## ఎక్సెల్ బైక్ బొలెరో వాహనం ఢీకొని ఇద్దరు మృతి




**బద్వేల్ మే 17 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం కలసపాడు మండలంలోని కలసపాడు ఐటిఐ కాలేజ్ దగ్గర శనివారం సాయంత్రం ఎక్సెల్ బైకు బొలెరో వాహనం ఢీకొని ఎక్సెల్ బైక్ లో ఉన్న అవ్వ మనవడు ఇద్దరు మృతి చెందారు. మృతి చెందినవారు కలసపాడు మండలం సింగరాయపల్లి గ్రామానికి చెందిన తలారి జస్వంత్ 14 సం. అతని అవ్వ ఎంబడి సౌరమ్మ45 సం. ఇరువురు కలసపాడు నుంచి సింగరాయపల్లెకు వెళుతుండగా ఐటిఐ కాలేజ్ దగ్గర ఎక్సెల్ బైకు బొలెరో వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు సింగరాయపల్లిలో జరిగే తిరుణాలకు సరుకుల నిమిత్తం కలసపాడు నుంచి ఇంటికి సరుకులు తీసుకు వెళుతుండగా అటువైపు చెన్నుపల్లి నుంచి గొర్రెలు తీసుకొని సంతకు వెళుతుండగా ఐటిఐ కాలేజ్ దగ్గర ప్రమాదం జరిగింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేసి విచారిస్తున్నట్లు కలసపాడు ఎస్సై ఎల్ తిమోతి తెలిపారు.

## తలారి పరుశురాముడు శకుంతలమ్మ దంపతుల వివాహ వార్షికోత్సవం



**గుంతకల్లు మే 17 (ప్రజా జ్యోతి):** శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం ధర్మకర్తలు తలారి పరశురామ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధినేత తలారి పరశురాముడు శకుంతలమ్మ దంపతులు పెళ్లి వార్షికోత్సవ పురస్కరించుకొని 36 సంవత్సరాలు పూర్తి చేసుకుని 37 సంవత్సరంలోకి అడిగిడుతున్న శుభ సందర్భంగా ఆలయ అర్చకు లు చెన్నకేశవ రాకేష్ స్వామి ఆలయ సిబ్బంది శివ రత్న రాము జై రాం మురళి ఆలయంలో పూలదండలతో సన్మానిస్తూ సాధారణ స్వాగతం పలుకుతూ ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాధ్యాయులన్నీ దర్శించి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చన సేవ ప్రత్యేక అలంకరణతో విశేష పూజలు నిర్వహిస్తూ అనంతరం అన్నదాన ఆశ్రమంలో ప్రత్యేక వంటకాలతో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది. చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ ఈరోజు ఆలయ వ్యవస్థాపకులు వివాహ శు భాకాంక్షలు తెలియజేస్తూ ఎందరో మహానుభావులు అందులో ఒకరు మన ఆలయ ధర్మకర్తలు 15 సంవత్సరాల క్రితం టి పి ఆర్ ట్రస్ట్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు ఉచిత విద్య వైద్యం ఉపాధి పెళ్లిళ్లు హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ ఈరోజు కోట్లు విలువ చేసే స్థలము కోట్లువిలువ చేస్తే ఆలయము ప్రతినిత్యం అన్నదానం చేయడం అందరికీ సాధ్యం కానిది ఎంత సంపాదించినా ఇంకా సంపాదించాలన్న వారే ఉన్నారు, కానీ ఇలా ఉన్న దానిలో దైవ సేవకు అన్నదాన పుణ్యసేవకు చేయడం ఒక్క తలారి పరశురాం శకుంతలమ్మ వారికే సాధ్యమని అన్నారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ మా సార్ మేడం కు అష్ట ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు వారి కుటుంబాన్ని మరెన్నో పుణ్య కార్యాలు చేయాలని ఆ దేవుడు ఆశీస్సులు ఇవ్వాలని కోరుచున్నాము తలారి పరుశురాముడు మాట్లాడు తూ నేను నా భార్య లక్ష్మీనారాయణ స్వామి వారి సేవలోనే ఉంటామని నాకు ఆ దేవుడు శక్తి ఇచ్చినంత వరకు ప్రజాసేవ దైవ సేవలోనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిత్య అన్నప్రసాద వితరణ సేవకులు పాల్గొనడం జరిగినది.

## రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైల్వే పాఠశాల విద్యార్థు లకు విద్యా మిత్ర కిట్స్ మంజూరు

మంచి మనసున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు




గుంతకల్లు మే 17 (ప్రజా జ్యోతి): గుంతకల్లు రైల్వే ఉన్నత పాఠశాలకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ మంజూరు చేసిన రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కి పాఠశాల విద్యార్థులు కలసి ఇటీవల గుత్తికి విచ్చేసిన మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాలలో దాదాపు 600 మంది విద్యార్థులు చదువు కుంటున్నారు. వీరికి విద్యకు సంబంధించిన కిట్స్ బెల్టు డ్రస్సు వ్యాగు నోట్ బుక్స్ మొదలగు వాటిని రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థులకు మాత్రమే అందజేసేవారు అయితే ప్రధానోపాధ్యాయు లు యొక్క వినతి మేరకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి ఈ రైల్వే పాఠశాలకు కూడా ఈ సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవ టం వలన సంబంధిత ప్రాజెక్ట్ అధికారి ద్వారా ప్రొసీడింగ్స్ ఇచ్చి వెంటనే ఆ పాఠశాల విద్యార్థులకు కూడా అందజేయుటకు సంబంధిం చిన తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్తులో ప్రతి విద్యా సంవత్సరం కూడా ఈ అవకాశాన్ని విద్యార్థులకు వినియోగించు కోవడం కోసం ప్రభుత్వం ద్వారా ఇప్పించుటకు నారా లోకేష్ విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగినది. దీనివలన ఎంతోమంది పేద కుటుంబానికి చెందిన విద్యార్థులు లబ్ధి పొందుతారని ఉపాధ్యాయ నాయకులు డాక్టర్ సందే మాధవరావు రైల్వే అధ్యాపకులు శేఖర్ బాబు మంత్రి కి తెలియజేశారు. ఈ సదుపాయాన్ని కల్పించిన ప్రభుత్వానికి పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాట సింగరాంలో కూల్చివేతలు

**రంగారెడ్డి :** అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారం సర్వే నెంబర్లు 10/95, 10/96 ల లోని ప్రభుత్వ భూముల్లో నిర్మించిన పలు అక్రమ నిర్మానాలను అబ్దుల్లాపూర్ మెట్ తహసిల్దార్ బీ.సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యు సిబ్బంది జేసీబీ లతో కూల్చి వేయించడం జరిగింది, గత కొద్ది రోజుల క్రితం నుండి ఈ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నట్లు, అదేవిధంగా ఈ ప్రభుత్వ భూమిలో కొంతమంది స్థానిక

# జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్లకు కిట్లు పంపిణీ

గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త వాసగిరి మణికంఠ

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబానికి అండగా నిలిచిన అధ్యక్షులు "పవన్ కళ్యాణ్" కి కృతజ్ఞతలు తెలిపిన జనసైనికులు.


కష్టకాలంలో పార్టీతో ఉంటూ పార్టీ విజయానికి కారణమైన క్రియ సభ్యులకు ప్రశంసా పత్రం పంపిన పవన్ కళ్యాణ్

గుంతకల్లు నియోజకవర్గంలోనే అత్యధిక సభ్యత్వాలు చేసిన పవర్ శేఖర్ మరియు బండి చంద్రకళశేఖర్ కి జనసేనాని తరుపున ప్రత్యేక ప్రశంస...



**గుంతకల్లు మే 17 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం, కసాపురం రోడ్డులో ని జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గం జనసేనపార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో పార్టీ అబ్జర్వర్ల పరిశీలనలో గుంతకల్లు నియోజకవర్గంలోని మూడు మండలాలు పామిడి, గుత్తి, గుంతకల్లు కు చెందిన క్రియాశీలక సభ్యత్వ నమోదులో ముఖ్య భూమిక పోషించినటువంటి వాలంటీర్లకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ జనసేన నాయకుల, జనసైనికుల, వీర మహిళల కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన పార్టీ అధినేత"పవన్ కళ్యాణ్" ప్రారంభించిన "5 లక్షల రూపాయల జీవిత భీమా" మరియు "50 వేల రూపాయల ప్రమాద భీమా" కి సంబంధించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఐడి కార్డులు మరియు ప్రశంసా పత్రం క్రియాశీలక సభ్యులకు కేంద్ర కార్యాలయం సూచన లు మేరకు పంపిణీ చేశామని, పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారి భద్రతా, భవితవ్యం ఈ మెంబర్షిప్ ద్వారా పార్టీ వారికి భరోసానిస్తుందన్నారు. ముఖ్యంగా ఇంతటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రతి జనసేన కుటుంబ సభ్యునికి భరోసాగా ఉన్న శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కి జనసైనికులు అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్ గుత్తి మండల, పట్టణ అధ్యక్షులు పోతురాజుల చిన్న వెంకటేశులు,పాటిల్ సురేష్ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్,ఎస్ కృష్ణ 50 మంది క్రియా వాలంటీర్లు, పెద్దఎత్తున మూడు మండలాలు పామిడి, గుత్తి, గుంతకల్లు జనసేన కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# 515 మంది లబ్ధిదారులకు 2 బిహెచ్ కె పట్టాలు పంపిణీ



**హైదరాబాద్ :** బోజగుట్ట లబ్ధిదారులకు ర్యాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా కేటాయింపులు వివక్షకు తావు లేకుండా అర్హతను బట్టి కేటాయింపులు. రాబోయే కాలంలో హైదరాబాద్ నగరంలో అనేక ఇల్లు నిర్మిస్తాం రెచ్చగొట్టి నిర్మాణాలను అడ్డుకుంటే కఠినంగా వ్యవహరిస్తాం. మంత్రి పొన్నం ప్రభాకర్ పేదల సంక్షేమమే ధ్యేయంగా వివక్షకు తావు లేకుండా అర్హతను బట్టి పారదర్శకంగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తున్నామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాంపల్లి నియోజకవర్గంలోని బోజాగుట్ట 515 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు నాంపల్లి శాసనసభ్యులు మాజీద్ హుస్సేన్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలసి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. నిష్పక్షపాతంగా ఎక్కడ కూడా రాజీ పడకుండా అర్హులైన అందరికీ రెండు పడకల గదుల ఇళ్ళను అందిం చడం జరుగుతుందని, రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా వికలాంగులు, ఒంటరి మహిళలకు కింది ఫ్లోర్ లలో కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇళ్ల పట్టాలకు సంబంధించి రాండమైజేషన్ జరిగిందనీ తెలుపుతూ అర్హతలు, క్యాటగిరి బట్టి ఇండ్లు లబ్ధిదారులకు అందాతాయని పేర్కొన్నారు. అదేవిధంగా బోజగుట్ట లో ఇళ్లు పొందిన వారు అందరికీ అవగాహన కల్పించడం తో పాటు, ఆ ప్రాంత ప్రజలలో కూడా లబ్ధిదారులు అవగాహన కల్పించాలని సూచించారు. పట్టాలు అందుకున్న ప్రతి ఒక్కరికి 6నెలల్లో 73 బ్లాక్కు నిర్మించి 1800 మందికి అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఆ ప్రాంతంలోని కొంత మంది ఇళ్ల నిర్మాణం చేపట్టకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి దృష్టికి రాగా ఇబ్బందులు సృష్టిస్తే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. హైదరాబాద్ లో ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ చేపట్టలేక పోయామని ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పంపిణీ ప్రక్రియ చేపట్టడం జరిగిందని సన్న బియ్యం లబ్ధిదారు ఇండ్లలో భోజనం చేయడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అల్పాహారం ఇచ్చేలా కార్యక్రమం కూడా ప్రభుత్వ పరిశీలన ఉందని, కూలి పని చేసుకునే వారి పిల్లలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, పిల్లల బాగోగులు కేంద్రాలే చూసు కుంటాయని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

తెలంగాణలో అర్హత కలిగిన ప్రతి యువతకు బాసటగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నామని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలలలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. పెండింగ్ లో ఉన్న 26 వేల ఇళ్లను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. హైదరాబాద్ లో ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలంటే స్థలాలు లేకపోవడంతో రెండు పడకల గదుల ఇళ్లకు ప్రాధాన్యత పెరిగిందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేదల పక్షాన అండగా నిలబడాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి హెచ్చరించారు. బోజగుట్ట లో శాంతి భద్రతల సమస్య లేకుండా సమస్యల పరిష్కారం చేయటంతో పాటు పేదలను ఆదుకుంటామని మంత్రి వివరించారు. ప్రభుత్వం అర్హత గల పేదలు అందరికీ కొత్తగా రేషన్ కార్డులు అందిస్తుందని అలాగే యూనిట్ల సంఖ్య పెంచటం జరుగుతుందని మంత్రి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టి తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్,ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, డిఆర్వో ఈ వెంకటాచారి, ఆర్డీవో రామకృష్ణ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో కొమిరెడ్డి దంపతుల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి

**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్రంలో అరుదైన దంపతులు కొమిరెడ్డి దంపతులు అని కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పోరాటం చేసిన ఆ పుణ్య దంపతుల కాంస్య విగ్రహాలను కోరుట్ల నియోజకవర్గంలో తేదీ 8 9 2025 రోజున నిర్వహించే కొమిరెడ్డి జ్యోతక్క వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యతతో ఇట్టి పుణ్య దంపతుల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు ఇట్టి విగ్రహాల ఏర్పాటుకు ఒక కమిటీని ఏర్పాటు చేసి విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి సముచితమైన స్థలం చూడాలని విగ్రహాల తయారీ ప్రక్రియ త్వరలోనే ప్రారంభించే విధంగా అట్టి కమిటీ బాధ్యతలు తీసుకోవాలని సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత తెలంగాణ ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాస్ రావు కోరారు ఇది కేవలం తన వ్యక్తిగత విషయం కాదని నియోజకవర్గ ప్రజల కోరిక అని అనునిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడిన మహనీయులు కావున వారి విగ్రహాల ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజల కోరిక మేరకే తన అభిప్రాయాన్ని వ్యక్తపరచానన్నారు ప్రతి ఒక్క నాయకులు కార్యకర్త కృషి కొమిరెడ్డి దంపతుల విగ్రహాలను చేయాలని కోరుకుంటున్నారన్నారు కావున కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు కొమిరెడ్డి దంపతుల విగ్రహ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరుకుంటున్నానన్నారు

## చందయ్యాపల్లెను "రెవెన్యూ గ్రామం"గా ఏర్పాటు చేయాలి

**జగిత్యాల :** ముప్పై ఏళ్లక్రితం గ్రామపంచాయతీగా ఏర్పాటు కాబడ్డ బుగ్గారం మండలం చందయ్యాపల్లె రెవెన్యూ గ్రామనీగా ఏర్పాటు చేయకపోవడంతో వివిధ రకాల పన్నుల మూలంగా వచ్చే ఆదాయం లేక చందయ్యాపల్లె జి పి నష్టపోతున్నామనిచందయ్యాపల్లె మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం బుగ్గారం లో జరిగిన భూభారతి అవగాహనా సదస్సుకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, కలిసి తో మంత్రి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగ కిషన్ రెడ్డి చందయ్యాపల్లెను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలనీ గ్రామప్రజల పక్షాన వినతిపత్రం అందజేశారు. 1995 లో బుగ్గారం గ్రామపంచాయతీ నుండి చందయ్యాపల్లె వేరు చేయబడి కొత్త గ్రామపంచాయతీ గా ఏర్పడిందని కిషన్ రెడ్డి తెలిపారు. భూముల క్రయ, విక్రయాలు రైతులు చేసినప్పుడు రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో వచ్చే ఆదాయంతో పాటు మైనింగ్, ఇసుక, రెవెన్యూ ఆదాయం పాత పంచాయతీకే వెళ్తుందని దాంతో ఆదాయం లేక చందయ్యాపల్లె పంచాయతీ వెల వెల బోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా చందయ్యాపల్లెలో రేషన్ షాపు లేదని ప్రజలు చిన్నపూర్ వెళ్లి రేషన్ సరుకులు తీసుకువస్తున్నారని దీనికోసం పలుమార్లు అధికారులకు విన్నవించిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా ఉందని పేర్కొన్నారు. పరిపాలన సౌలభ్యం కోసమే నూతన గ్రామపంచాయతీ లు ఏర్పాటు చేసినప్పటికి

## బిజినెస్

# ఇలా చేస్తే ఇంటి విలువ తగ్గుతుంది

### తుర్కియే బ్రాండ్స్ అమ్మకాలను నిలిపివేసిన మింత్ర, అజియో




ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. మద్దతు ఇవ్వడంతోపాటు డ్రోన్లు, ఆయుధాలను కూడా సరఫరా చేసింది. దీంతో తుర్కియేపై భారత ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం నెట్టింట 'బాయ్‌కాట్ తుర్కియే' ట్రెండ్ అవుతోంది. ఆ దేశ వస్తువులను భారత్‌లో నిషేధించాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయ వ్యాపారులు తుర్కియేతో వాణిజ్య సంబంధాలను తెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు వ్యాపారులు తుర్కియే యాపిల్స్, ఇతర వస్తువుల విక్రయాన్ని నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ సంస్థలు మింత్ర అజియో వచ్చి చేరాయి. తమ ప్లాట్‌ఫామ్‌ల నుంచి తుర్కియేకి చెందిన వస్త్ర బ్రాండ్లను తొలగించాయి. గత వారం నుంచి ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన ప్రముఖ ఆన్‌లైన్ ఫ్యాషన్ పోర్టల్ మింత్రా తెలిపింది. రిలయన్స్‌కు చెందిన ఆన్‌లైన్ ఫ్యాషన్ పోర్టల్ అజియో కూడా తుర్కియేకి చెందిన ప్రముఖ వస్త్ర బ్రాండ్లయిన కోటాన్, ఎల్‌సీ వైకికి, మావి వంటి వాటి అమ్మకాలను తమ సైట్‌లో నిలిపివేసింది. అంతేకాకుండా, తుర్కియేలో తమ సంస్థ కార్యకలాపాలను కూడా మూసివేసినట్లు రిలయన్స్ అధికారి ఒకరిని ఉటంకిస్తూ వరుస కథనాలు వస్తున్నాయి.

### కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి.. ఆర్బీఐ ప్రకటన



దేశంలో కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి. మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ .20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ .20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్బీఐ అధి నాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

హైదరాబాద్‌లో ఓ హైరైజ్ అపార్ట్‌మెంటది. దాదాపు పదేళ్ల క్రితం నిర్మాణం పూర్తి చేసి.. నివాసిత సంఘానికి అప్పగించేసింది నిర్మాణ సంస్థ. రెండు మూడేళ్లు బాగానే ఉన్నా.. ఆ తర్వాతే ఒకరిద్దరు ప్రతికూల సభ్యులతో నివాసిత సంఘం సర్వనాశనమైంది. పదేళ్ల క్రితం డెవలపర్ వసూలు చేసిన రూ.3.2 కోట్ల కార్పస్ ఫండ్.. ప్రస్తుతం వడ్డీతో సహా కలిపి రూ.4-5 కోట్ల వరకుంది. ఏం లాభం ప్రాజెక్ట్ నిర్వహణ చేసుకునే స్థితిలో అసోసియేషన్ లేదు. మధ్యలో ఓసారి కమ్యూనిటీ బాధ్యతలు చేపట్టేందుకు మహిళా సభ్యులు ధైర్యంగా ముందుకొస్తే.. వాళ్ల మీద లేనిపోని పోలీసు కేసులు పెట్టడంతో మనకొచ్చిన గొడవెందుకులే అని వాళ్లూ వెనుదిరిగారు. ఫలితంగా ఆ అపార్ట్‌మెంట్ రంగులు వెలిసి, రోడ్లు పాడైపోయి బోసిపోయింది. దీంతో ప్రస్తుతం అక్కడ అపార్ట్‌మెంట్ ధర చ.అ.కు రూ.5 వేలు ఉంటే.. ఈ ప్రాజెక్ట్‌లో మాత్రం రూ.3,500లకు మించి పలకట్లేదు. రెసిడెన్షియల్ అసోసియేషన్లలో ఒకరిద్దరు సభ్యులతో కలిగే నష్టాలకు ఇదొక ఉదాహరణ మాత్రమే. నగరంలోని కమ్యూనిటీ అసోసియేషన్ల లో 50 శాతం వరకు ఇలాంటివే ఉంటాయంటే ఆశ్చర్యం లేదు. వార్షిక నిర్వహణ బాధ్యత నివాసిత సంఘాలదే అన్న ప్రాథమిక సూత్రాన్ని విస్మరిస్తే.. తగ్గేది మనం ఉండే ఇంటి విలువే.

**ప్రతీది బిల్డరే చేయాలంటే ఎలా?**

ప్రతి ఒక్కరూ కష్టపడినే సొమ్ముతోనే ఇల్లు కొనుక్కుంటారు. పండుగలకు, ప్రత్యేక సందర్భాలలో ఇంటిని అందంగా తీర్చిదిద్దుకోమా? నాలుగైదేండ్లకు ఒకసారి రంగులు వేసుకోవటం, పగుళ్లు వచ్చినా, డ్రైనేజీ, బోర్, లిఫ్ట్ వంటి వాటిల్లో సమస్యలొస్తే రిపేరు చేసుకోమా? అలాగే అపార్ట్‌మెంట్లలో ఉండే వాళ్లూ అంతే అసోసియేషన్ సభ్యులు



అందరూ కలిసి చేసుకోవాలే తప్ప.. ప్రాజెక్ట్‌లో ఏ నిర్వహణ పనులైనా బిల్డరే చేయించాలని పట్టుబడుతూ కూర్చుంటే పాడైపోయేది మీరు ఉండే ఇళ్లేనని గుర్తుంచుకోండి. నిర్వహణ వ్యయాన్ని కార్పస్ ఫండ్ నుంచి ఖర్చు పెట్టుకోవాలే గానీ అన్నింటికీ బిల్డరే చేయాలని కూర్చుంటే మూర?త్వమే అవుతుంది. ఎవరి ప్రాపర్టీని వాళ్లే కాపాడుకోవాలి.

**పైన పటారం.. లోన లొటారం..**

'పైన పటారం లోన లొటారం' అన్న చందంగా.. భవనం బయట నుంచి చూస్తే రంగులు వెలిసి, రోడ్లు పాడైపోయి వికారంగా కనిపిస్తుంటుంది గానీ అదే అపార్ట్‌మెంట్ లోపలికి వెళ్లి చూస్తే మాత్రం అందమైన ఇంటీరియర్‌తో లగ్జరీగా బాగుంటుంది. అయినా ఏం లాభం బయటి నిర్మాణం అంద విహీనంగా కనిపిస్తుంటే ఇంటి విలువ తగ్గుతుంది. పాజిటివ్ మైండ్‌సెట్ ఉన్న సభ్యులనే ఎన్నుకొని ప్రాజెక్ట్‌ను అభివృద్ధి పరుచుకోవాలని పరిశ్రమ నిపుణులు సూచిస్తున్నారు.

**నివాసిత సంఘానికి సప్త సూత్రాలు!**

పాజిటివ్ మైండ్ ఉన్న వాళ్లనే అధ్యక్షులుగా ఎన్నుకోవాలి. నిర్వహణ కోసం వారిని ప్రోత్సహించాలి. వాళ్ల పనులకు అడ్డుపడుతూ, లోపాలను ఎంచకూడదు. ఇదేమీ వేతనం వచ్చే పదవి కాదు. సామాజిక సేవ లాంటిదే. అలాంటప్పుడు వాళ్ల పనులు వదిలేసి మన ప్రాజెక్ట్ బాగుండాలని, అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో ముందుకొస్తే లేనిపో ని మాటలతో, అభాండాలను వేయకూడదు. ప్రతి అసోసియేషన్‌లో 2 శాతం నెగిటివ్ మైండ్‌సెట్ ఉన్న సభ్యులుంటారు. వాళ్లను వదిలేసి మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయాలను తీసుకోవాలి. ఒకరిద్దరు సభ్యుల చెప్పుడు మాటలు విని తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దు. కమ్యూనిటీ అంతా ఒక కుటుంబంలా ఉంటే.. ఆనందం, ఆరోగ్యంతో పాటు బయటి వాళ్లలో కమ్యూనిటీ పట్ల మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. దీంతో ప్రాజెక్ట్ విలువ పెరుగుతుంది. పిల్లలు ఉంటే వీకెండ్స్, సెలవు రోజుల్లో ఆటలు, సాంస్కృతిక పోటీల వంటివి నిర్వహించాలి. పెద్దల కోసం తీర్థయాత్రలు, వన భోజనాల వంటివి ఏర్పాటు చేయాలి. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థలను క్రమం తప్పకుండా చెక్ చేపించాలి. పార్క్, గ్రీనరీ, లిఫ్ట్, జనరేటర్ వంటి వసతులను నిర్వహణ చేసుకోవాలి. ఇందుకోసం అయ్యే వ్యయాలను సభ్యులు అందరూ కలిసి పంచుకోవాలి.

# జెన్సోల్‌లో మరో వికెట్ డౌన్.. సీఎఫ్ఓ రాజీనామా

**ఢిల్లీ:** జెన్సోల్ ఇంజనీరింగ్‌లో మరో కీలక వికెట్ పడింది. కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జబీర్మహెంది మొహమ్మద్రాజా అగా తన పదవికి రాజీనామా చేశారు. తక్షణమే తన పదవి నుంచి వైదొలుగుతున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో పేర్కొన్నారు. కంపెనీ ప్రమోటర్లు అన్‌మోల్ సింగ్ జగ్గీ, పునీత్ సింగ్ జగ్గీ తమ పదవులకు రాజీనామా చేసిన కొన్ని రోజులకే తాజా పరిణామం చోటుచేసుకుంది. విద్యుత్తు వాహనాల కొనుగోళ్ల కోసం కంపెనీ పేరిట తీసుకున్న రుణాలను, సొంత అవసరాలకు ఉపయోగించుకున్నారనే ఆరోపణలపై ప్రమోటర్లపై మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో వివిధ నియంత్రణ సంస్థలు విచారణ జరుపుతున్నాయి. దీంతో ప్రమోటర్లు తమ పదవుల నుంచి వైదొలిగారు. ప్రస్తుత పరిస్థితుల్లో తన విధులు నిర్వర్తించడానికి శారీరక, మానసిక ఆరోగ్యం సహకరించడం లేదని పేర్కొంటూ సీఎఫ్ఓ కూడా వైదొలిగారు. మరోవైపు జెన్సోల్ ఇంజనీరింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చినప్పటి నుంచి తీవ్రమైన అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంటూ వచ్చిన ఆ కంపెనీ షేర్లు.. మళ్లీ రాణిస్తుండడం గమనార్హం. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత గడిచిన రెండు-మూడు వారాల పాటు వరుసగా లోయర్ సర్క్యూట్‌లను తాకిన ఆ కంపెనీ షేరు.. గడిచిన నాలుగు రోజులుగా అప్పర్ సర్క్యూట్ వద్ద ముగుస్తోంది. శుక్రవారం మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ స్టాక్ రూ.65.56 వద్ద కొనసాగుతోంది. ఆల్‌టైమ్ గరిష్ఠమైన రూ.1329తో పోలిస్తే ఇప్పటి వరకు దాదాపు 95.30 శాతం మేర విలువ క్షీణించింది.




## స్పోర్ట్స్

## చరిత్రకు అడుగు దూరంలో కోహ్లీ..

# డాషింగ్ ఓపెనర్ రికార్డు గల్లంతు!

ఐపీఎల్ 18వ సీజన్‌లో చేలరేగిపోతున్న విరాట్ కోహ్లీ చరిత్రకు అడుగుదూరంలో నిలిచాడు. ఈ ఎడిషన్‌లో ఇప్పటికే 7 హాఫ్ సెంచరీతో గర్జించిన విరాట్.. మరో ఒక ఫిఫ్టీ సాధించాడంటే ఈ లీగ్‌లో 'ఆల్‌టైమ్ రికార్డు' బద్ధలు కొడుతాడు. ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 62 అర్ధ శతకాలు ఉన్నాయి. భీకర ఫామ్‌లో ఉన్న ఈ రన్ మెషీన్ మరొకసారి బ్యాటు ఝులిపించి యాభైకి చేరువైతే డేవిడ్ వార్నర్ ను అధిగమిస్తాడు. ఐపీఎల్‌లో నిలకడగా రాణిస్తున్న ఆటగాళ్లలో కోహ్లీ ముందు వరుసలో ఉంటాడు. 2016లో నాలుగు సెంచరీలో రికార్డులు నెలకొల్పిన విరాట్.. ప్రస్తుతం అర్ధ శతకాలతోనూ ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. ప్రస్తుతం అతడు 62 ఫిఫ్టీలతో డేవిడ్ వార్నర్‌తో సమానంగా ఉన్నాడు. ఆసీస్ ఓపెనర్ ఐపీఎల్‌కు దూరం కావడంతో అతడి రికార్డును బ్రేక్ చేసే సువర్ణావకాశం కోహ్లీకి రానుంది. శనివారం చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కతాపై కింగ్ కోహ్లీ ఈ రికార్డు బ్రేక్ చేయాలని యావత్ ఆర్సీబీ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. వార్నర్ 184 ఇన్నింగ్స్‌ల్లో 62 ఫిఫ్టీలు బాదగా.. కోహ్లీ 255 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. ఇక పంజాబ్ కింగ్స్ మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ 51 హాఫ్ సెంచరీతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. అభిమానులు ముద్దుగా గబ్బర్‌గా పిలుచుకునే ధావన్ 221 ఇన్నింగ్స్‌ల్లో ఇన్ని యాభైలు సాధించాడు.

**బ్రేక్ తర్వాత తొలి పోరు**







వారం రోజులకుపైగా వాయిదా పడిన ఐపీఎల్ 18వ సీజన్ లీగ్ మ్యాచ్‌లు నేటితో పునః ప్రారంభం కానున్నాయి. హిటర్ల బ్యాటింగ్ మెరుపులు.. బౌలర్ల వికెట్ సంబురాలను చూడలేకపోయిన అభిమానులు ఇక పండుగ చేసుకోనున్నారు. ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగా మారిన వేళ శనివారం బెంగళూరులో ఐపీఎల్ షో టైమ్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును కోల్‌కతా నైట్ రైడర్స్ ఢీ కొడుతోంది. ఈ మ్యాచ్‌తో మళ్లీ ఐపీఎల్ సందడి మొదలవుతుండడంతో భారీగా ఫ్యాన్స్ మైదానానికి తరలి రానున్నారు.

### భారత్‌పై తొలి మ్యాచ్.. విండీస్ 'మిస్టర్ కూల్ కెప్టెన్' ఇతడే..!

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌కోసం అన్ని జట్లు సన్నద్ధమవుతున్నాయి. జూన్‌లో మొదలుకాబోయే నూతన ఎడిషన్‌కు కొత్త సారథులను ప్రకటిస్తున్నాయి. తాజాగా వెస్టిండీస్ సెలెక్టర్లు రోస్టన్ ఛేజ్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. మార్చిలో క్రెగ్ బ్రాత్‌వైట్ రాజీనామా చేయడంతో ఆల్‌రౌండర్ అయిన రోస్టన్‌కు శనివారం పగ్గాలు అప్పగించింది విండీస్ బోర్డు. 33 ఏళ్ల రోస్టన్ రెండేళ్లుగా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఆస్ట్రేలియా సిరీస్‌తో రోస్టన్‌కు తొలి సవాల్ ఎదురుకానుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఆసీస్‌కు కూడా ఇదే మొదటి సిరీస్. బ్రాత్‌వైట్ మార్చిలో టెస్టు సారథిగా తప్పుకున్నాడు. దాంతో, కొత్త కెప్టెన్ కోసం పలువురి పేర్లను పరిశీలించారు. జాన్ క్యాంప్‌బెల్, జొషువా డిసిల్వా, జస్టిన్ గ్రీవ్స్.. ఇలా పేర్లను పరిశీలించారు. ప్రస్తుతం వన్డే, టీ20లకు కెప్టెన్‌గా కొనసాగుతున్న షై హెూప్ ను కూడా సంప్రదించారట. కానీ, అతడు రెండు ఫార్మాట్లపై దృష్టి సారించేందుకే మొగ్గు చూపడంతో చివరకు రోస్టన్‌కు బాధ్యతలు అప్పగించారు. స్పిన్నర్, టెయిలెండర్ బ్యాటర్ అయిన జొమెల్ వారికన్ అతడికి డిప్యూటీగా ఎంపికయ్యాడు.



### ఐపీఎల్ రీస్టార్ట్.. కేఎల్ రాహుల్‌కు ప్రమోషన్?



భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా మధ్యలోనే ఆగిపోయిన ఐపీఎల్-2025 సీజన్ తిరిగి ప్రారంభానికి సిద్ధమైంది. శనివారం(మే 17) చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరగనున్న మ్యాచ్‌తో ఈ ఏడాది సీజన్ పునఃప్రారంభం కానుంది. ఈ క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ మెనెజ్‌మెంట్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో అగ్రస్థానానికి ప్రమోట్ చేయాలని ఢిల్లీ మెనెజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇంకా మూడు లీగ్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఢిల్లీ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 13 పాయింట్లతో ఐదవ స్థానంలో ఉంది. ఈ మూడు మ్యాచ్‌లలో అక్షర్ పటేల్ నేతృత్వంలోని ఢిల్లీ జట్టు విజయం సాధిస్తే.. ఎటువంటి సమీకరణాలు లేకుండా ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖారారు చేసుకుంటుంది. ఈ క్రమంలో రాహుల్‌ను ఓపెనర్‌గా పంపాలని హెడ్ కోచ్ హేమంగ్ బదాని, మెంటార్ కెవిన్ పీటర్సన్ నిర్ణయం తీసుకున్నట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా తమ కథనంలో పేర్కొంది. మిగిలిన మూడు మ్యాచ్‌లలో ఫాఫ్ డుప్లెసిస్‌తో కలిసి ఢిల్లీ ఇన్నింగ్స్‌ను రాహుల్ ప్రారంభించే అవకాశముంది. ఈ ఏడాది సీజన్‌లో రాహుల్ 10 మ్యాచ్‌లలో ఆడాడు. కేవలం ఒక్క మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన రాహుల్.. రెండు సార్లు మూడో స్థానంలో, మిగిలిన మ్యాచ్‌లలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆరంభ మ్యాచ్‌లలో ఢిల్లీ ఇన్నింగ్స్‌ను జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్, డుప్లెసిస్ ప్రారంభించారు. ఆ తర్వాత ఫ్రెజర్ మెక్ గర్క్‌ను పేలవ ఫామ్ కారణంగా ఢిల్లీ మెనెజ్‌మెంట్ పక్కన పెట్టింది. దీంతో అతడి స్థానంలో అభిషేక్ పోరెల్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. అయితే డుప్లెసిస్ గాయం బారిన పడడంతో కరుణ్ నాయర్ కూడా ఓపెనర్‌గా వచ్చాడు. ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీకి ఓపెనర్లు మాత్రం మంచి ఆరంభాన్ని అందించలేకపోయారు. ఇప్పుడు రాహులైనా ఢిల్లీకి మంచి ఆరంభాలను అందిస్తాడో లేదో వేచి చూడాలి. ఢిల్లీ క్యాపిటల్స్ తమ తదుపరి మ్యాచ్‌లో మే 18న గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.



# రక్తం పంచుకు పుట్టిన వాళ్లే నా పతనాన్ని కోరుతున్నారు

## మంచు విష్ణు సంచలన కామెంట్స్




గత కొద్ది రోజులుగా మంచు ఫ్యామిలీ గొడవలపై నిత్యం ఏదో ఒక వార్త వస్తూనే ఉంది. ఆస్తి గొడవలు అని కొందరు అంటుంటే, లేదు లేదు ఇతర విషయాలలో గొడవలు అని అనేక ప్రచారాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంచు విష్ణు తాను నటించిన కన్నప్ప సినిమా ప్రమోషన్‌లో భాగంగా పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రాన్ని 2 వేల థియేటర్లలో విడుదల చేయనున్నారు. అయితే తాజాగా.. ఓ పాడ్ కాస్ట్‌లో మంచు విష్ణు మాట్లాడుతూ.. ముందుగా ప్రభాస్‌తో తనకి ఉన్న అనుభందాన్ని తెలియజేశారు. సినిమాలో నటించినందుకుగాను ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదని తెలిపారు. ప్రభాస్ నేను చాలా క్లోజ్. అతను ఎంత పెద్ద స్టార్ అనేది అతడికి తెలియదు. అతని లోకంలో అతనిది. ఎవరి గురించి పట్టించుకోడు. షూటింగ్ కి వచ్చాడా వెళ్లిపోయాడా.. అంతే. ఆసియాలోనే బిగ్గెస్ట్ స్టార్స్ లో ఒకరిగా ఉంటూ కూడా అంత హంబుల్ గా ఉండటం అతని గొప్పతనం. 'నువ్వు ఏ రోజుకీ మారకూడదు ప్రభాస్.. నువ్వు ఇలాగే ఉండాలి' అని అంటే.. 'ఏముంది, మనం ఎప్పుడూ ఇంతే కదా' అన్నాడు. అతను ఎల్లప్పుడూ అలానే ఉంటాడు అని మంచు విష్ణు చెప్పుకొచ్చాడు. ఇక 15 ఏళ్ల క్రితం ఓసారి నేనూ ప్రభాస్ మాట్లాడుకుంటున్నప్పుడు, నువ్వు ఎందుకు ఎక్కువ కలవవు అని అడిగాడు ప్రభాస్. ఎక్కువ కలిస్తే నేను నీకు నచ్చను బ్రదర్ అని అన్నాను అని మంచు విష్ణు తెలిపాడు ..మూడు నెలలకో ఆరు నెలలకో ఒకసారి కలుసుకుంటే, మనం ఎప్పటికీ గ్రేట్ ఫ్రెండ్స్ గా ఉంటాం. ఎందుకంటే మనిద్దరం వేర్వేరు బడుల నుంచి వచ్చాం. నేను లేచే టైం.. నీ పడుకునే టైం. రెండూ డిఫరెంట్ కదా . అయినా సరే మనం ఎప్పటికీ మంచి సోదరులమే అని అతనితో చెప్పాను. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనాన్ని కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరి నా సక్సెస్ కోరుతున్నాడు. ఎన్ని జన్మలకైనా అతనికి నేను రుణపడి ఉంటాను. నిజంగా ప్రభాస్ కి నేను కృతజ్ఞుడిగా ఉంటాను అని మంచు విష్ణు అన్నారు. తన తండ్రి సంతోషమే తనకు ముఖ్యమని.. ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా పర్వాలేదు కానీ ఆయనకు చెడ్డపేరు తీసుకురాకూడదని మంచు విష్ణు అన్నారు.

## చిరంజీవి- అనిల్ రావిపూడి సినిమా..

# ఎంట్రీ ఇచ్చేసిన హీరోయిన్

చిరంజీవి- అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లోకి నయనతార ఎంట్రీ ఇచ్చేశారు. ఈమేరకు తాజాగా చిత్రయూనిట్ ఒక వీడియోను షేర్ చేస్తూ స్వాగతం పలికింది. కొద్దిరోజుల క్రితమే ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభోత్సవం జరిగింది. సాహు గారపాటి, సుష్మితా కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిరంజీవి 'రా' (రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్) ఏజెంట్‌గా కనిపించనున్నారనే టాక్ తెరపైకి వచ్చింది. భీమ్స్ సెసిరోలియో సంగీతం అందించనున్నారు. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ మూవీ 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

వీవస్త్రు%157లో నయనతార నటిస్తున్నట్లు కొద్దిరోజులుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. దీనిని ధృవీకరిస్తూ నయనతారతో ఒక ఫన్నీ వీడియోను క్రియేట్ చేసి విడుదల చేశారు. జూన్‌లో ప్రారంభం కానున్న షూటింగ్ కార్యక్రమాల్లో ఆమె పాల్గొననున్నారు. ఈ చిత్రంతో చాలారోజుల తర్వాత నయనతర హీరోయిన్‌గా తెలుగులో మళ్లీ అడుగుపెడుతున్నారు. ఇక ఈ సినిమా కోసం అతిథి పాత్రలో వెంకటేశ్ నటించనున్నారనే వార్త ప్రచారంలో ఉంది. ఈ సినిమాప్రారంభోత్సవంలో చిరంజీవిపై తీసిన ముహూర్తపు సన్నివేశానికి వెంకటేశ్ క్లాప్ కొట్టారు... సో.. అతిథి పాత్ర చేస్తున్నారు కాబట్టిప్రారంభోత్సవంలో అతిథిగా పాల్గొన్నారనే ఊహాగానాలు ఉన్నాయి. ఈ విషయం గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది




# దాదా సాహెబ్ ఫాల్కే గెటప్‌లో ఎన్టీయార్ స్టిల్స్ బయటకు...

దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి అనే పేరు సెన్సేషన్ అనే పదం రెండూ చెట్టాపట్టాలేసుకుని పక్కపక్కనే నడుస్తుంటాయి. ప్రస్తుతం మహేష్‌బాబుతో సినిమాకు సంబంధించి ఒక్క వార్తా బయటకు రాకుండా సినీ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ రేకెత్తిస్తున్న ఈ సక్సెస్ ఫుల్ డైరెక్టర్... ఇటీవలే తాను తీయబోయే మహాభారతం సినిమా గురించి ఓ అప్‌డేట్‌గా హీరో నాని కి పాత్ర ఇవ్వనున్నట్టు చెప్పి సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అదే క్రమంలో ఇప్పుడు మరోసారి ఆయన అంతకు మించిన సంచలనాన్ని సృష్టించారు. భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ ను సినిమాగా సమర్పించబోతున్నానని ప్రకటించారు. అంతేకాదు ఆయన చేసిన ప్రకటనను బట్టి చూస్తుంటే ఆ సినిమాలో కథానాయకుడి పాత్రను జూ.ఎన్టీయార్ పోషించబోతున్నారని దాదాపుగా రూఢీ అయింది. నిజానికి ఇది ఆయన రెండేళ్ల నాడే చెప్పిందే అయినప్పటికీ... ముడి సరకు అంతా రెడీ అయిపోయింది... ఇక షూటింగ్ పట్టాలెక్కబోతోంది అని ఆయన ప్రకటనతో తేలిపోయింది. తాజాగా ఆయన చేసిన పోస్ట్ ఇలా ఉంది..“నేను మొదటిసారి కథ విన్నప్పుడు, అది నన్ను మరేదీ లేని విధంగా భావోద్వేగపరంగా కదిలించింది. బయోపిక్‌ను సినిమాగా తీయడం చాలా కష్టం, ఫాదర్ ఆఫ్ ఇండియన్ సినిమా గురించి ఊహించడం మరింత సవాలుతో కూడుకున్నది. అయితే మా అబ్బాయిలు దానికి సిద్ధంగా ఉన్నారు సగర్వంగా, మేడ్ ఇన్ ఇండియాను ప్రజంట్ చేస్తున్నాను” రాజమౌళి ఈ చిత్రాన్ని ప్రకటించి రెండు సంవత్సరాలు అయింది. అప్పుడే ఈ చిత్రానికి మేడ్ ఇన్ ఇండియా అని పేరు పెట్టారు. ఇలా రాజమౌళి పోస్ట్ చేశారో లేదో... అలా ఈ పాత్రకు ఎన్టీయార్ పోషించబోతున్నారని వార్తలు వ్యాపించాయో లేదో... అంతే... ఆధునిక సాంకేతిక యుగపు నిపుణులు తమ టాలెంట్‌కు పదును పెట్టారు. దాదా సాహెబ్ ఫాల్కే పాత్రలో యంగ్ టైగర్ ఎలా ఉంటాడు అనేదానిపై తమ ఊహలకు రూపాల్ని ఇస్తున్నారు. వారికి అత్యాధునిక ఏఐ వంటి టెక్నాలజీలు తోడయ్యాయి. దాంతో జూనియర్ ఎన్టీఆర్ దాదా గెటప్ చిత్రాలు ఇంటర్నెట్‌లో తుఫానుగా మారాయి, ఏఐ రూపొందించిన ఈ చిత్రాలలో జూనియర్ ఎన్టీఆర్ దాదాసాహెబ్ ఫాల్కే పాత్రలో ఇమిడిపోయినట్టు కనిపిస్తున్నాడు, ఖాదీ కుర్తా ధరించి, కళ్ళద్దాలు గడ్డం తో ఆకట్టుకుంటున్నాడు



# ఎన్టీఆర్ బర్త్‌డే స్పెషల్.. థియేటర్స్‌లో 'యమదొంగ'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, మోహన్ బాబు, ప్రియమణి, మమత మోహన్‌దాస్ కాంబినేషన్‌లో వచ్చిన ఐకానిక్ సోషియో ఫాంటసీ చిత్రం 'యమదొంగ' బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20) సందర్భంగా ఈ చిత్రాన్ని మే 18 నుంచి రీ రిలీజ్ చేయనున్నారు. రీ రిలీజ్ కోసం టీం అమితంగా శ్రమించినట్లు తెలుస్తోంది. 'యమదొంగ'ను 8%ఖ%లో స్కాన్ చేసి, 4%ఖ% నాణ్యతకు కుదించి, అసాధారణమైన దృశ్య అనుభవాన్ని అందించేలా సిద్ధం చేశారు. ఈ అత్యాధునిక టెక్నాలజీతో అభిమానులు సినిమాను మరింత ఉన్నత నాణ్యతలో ఆస్వాదించవచ్చు. సోషల్ మీడియాలో 'యమదొంగ' రీ రిలీజ్ సందడి జోరుగా సాగుతోంది. ప్రధాన నటీమణులు ప్రియమణి, మమత మోహన్‌దాస్ షూటింగ్ రోజుల జ్ఞాపకాలను పంచుకుంటూ విడుదల చేసిన వీడియోలు అందరినీ ఆకట్టుకున్నాయి. రాజమౌళి దర్శకత్వ విజన్, ఎంఎం కీరవాణి సంగీతంతో 'యమదొంగ' మరోసారి తెరపై సందడి చేయనుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున రీ రిలీజ్ చేస్తున్నారు.

# 'పూరిసేతుపతి' ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్



సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ నిహారిక ఎన్ఎమ్ క్రేజీ పాన్ ఇండియా సినిమాలో నటించే అవకాశం దక్కించుకున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో తమిళ స్టార్ విజయ్ సేతుపతికి జోడీగా ఆమె కనిపించనుందని సమాచారం. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. కానీ, నిహారిక ఎన్ఎమ్ ఇటీవలే తమిళంలో 'పెరుసు' సినిమాతో నటిగా పరిచయమైన సంగతి తెలిసిందే. ఇప్పుడు పూరి జగన్నాథ్ మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్‌లో ఆమెకు కీలక పాత్రలో అవకాశం వచ్చిందని వార్తలు వినిపిస్తున్నాయి. PuriSethupathi అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. నిహారిక ఎన్ఎమ్ సోషల్ మీడియాలో తన కంటెంట్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు భారీ సంఖ్యలో ఫాలోవర్స్ ఉన్నారు. ఇప్పుడు ఆమె పాన్ ఇండియా సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వనుందనే వార్తలతో అభిమానులు, సినీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది ఆమె నటిగా కెరీర్‌లో మరో ముఖ్యమైన అడుగు కానుంది. పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. జూన్ 2025 నుంచి సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలుస్తోంది. ఈ సినిమాలో టబు, కన్నడ నటుడు దునియా విజయ్ కూడా ముఖ్య పాత్రల్లో నటించనున్నట్లు సమాచారం.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com